నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
శుక్రవారం | 12 జులై 2024 | www.navatelangana.com

అబార్షన్ కేసులో ముగ్గురు రిమాండ్



వివరాలు వెల్లడించిన సీఐ శ్రీనివాస్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణానికి చెందిన సమీరా బేగంకు ఇష్టం లేకుండా అబార్షన్ చేశారనే ఫిర్యాదు మేరకు గతంలో కేసు నమోదు చేసిన హుస్నాబాద్ పోలీసులు బుధవారం ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా విచారణ చేపట్టారు. హుజురాబాద్‌లోని మాధవి నర్సింగ్ హెూమ్‌లో కుటుంబ సభ్యులు అబార్షన్ చేయించారని తేలింది .దీంతో గతంలోనే కుటుంబ సభ్యులను రిమాండ్ పంపినట్లు పేర్కొన్నారు. ఇల్లీగల్ అబార్షన్ చేసిన హాస్పిటల్ యాజమాన్యాన్ని, వారికి సహకరించిన సిబ్బంది పాపిరెడ్డి, సత్యనారాయణ, రజితను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేష్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జహీరాబాద్‌కు ప్రత్యేక నిధులు కేటాయించాలి



ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసిన మాజీమంత్రి చంద్రశేఖర్

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి.. నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో కలిసి గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో నియోజకవర్గం అభివృద్ధిలో వెనుక బడిందని, జహిరాబాద్‌పై ప్రత్యేక చొరవ చూపించాలని కోరారు. పలు అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించి.. జహిరాబాద్ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు కండెం నర్సింహులు, మండలాధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, రామలింగారెడ్డి, మక్సుద్, బ్లాక్ ప్రెసిడెంట్ హర్షద్ అలీ, యుత్ కాంగ్రెస్ నాయకులు ఉదయ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

టైరు ఆట ఆడుతూ.. చెరువులో మునిగి



మూడో తరగతి విద్యార్థి మృతి

నవతెలంగాణ-ఝరాసంగం

టైరు ఆట ఆడుతుండగా.. టైర్ చెరువులోకి వెళ్లగా దానితోపాటు చెరువులోకి వెళ్లి నీటమునిగి ఎనిమిదేండ్ల బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల పరిధిలోని జీర్లపల్లి గ్రామంలో గురువారం జరిగింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన విష్ణువర్ధన్(8), మరో బాలుడితో కలిసి గ్రామ సమీపంలో గల బ్రిడ్జిపై టైరు ఆట ఆడుతూ వెళు న్నారు. అయితే విష్ణువర్ధన్‌కు చెందిన టైరు నేరుగా చెరువులోకి వెళ్లడంతో.. టైరు వెంబడి అతడు కూడా వాగులోకి వెళ్లి నీట మునిగి మృతి చెందాడు. గమనించిన మరో బాలుడు అరుపులు, కేకలు, వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకు న్నారన్నారు. అప్పటికే నీటిలో మునిగి విష్ణువర్ధన్ మృతి చెందగా.. మృతదేహాన్ని గ్రామస్తులు ఒడ్డు పైకి చేర్చారు. మృతుడు ప్రస్తుతం 3వ తరగతి చదువుతుు న్నాడు. బాలుడి తల్లిదండ్రులతో పాటు.. గ్రామస్తులు కన్నీటిపర్యంతమయ్యారు.



సామాజిక సేవలే లయన్స్ క్లబ్ లక్ష్యం

నవతెలంగాణ-వట్‌పల్లి

సామాజిక సేవలే లయన్స్ క్లబ్ లక్ష్యమని.. ప్రతీయేడు సామాజిక సేవలను విస్తరించుటలో వట్‌పల్లి లయన్స్ క్లబ్ కృషి అభినందనీయమని చీఫ్‌గెస్ట్ ఇన్స్టాలేషన్ అధికారి వి.లక్ష్మి, ఇండక్షన్ అధికారి డాక్టర్ అనంత రెడ్డిలు అన్నారు. బుధవారం రాత్రి ఎనిమిదో ఇన్స్టాలేషన్ పురస్కరించుకొని లయన్స్ క్లబ్ నూతన చైర్మెన్‌గా వట్‌పల్లికి చెందిన మోహిన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. సామాజిక సేవలో భాగంగా లయన్స్ క్లబ్ భవన నిర్మాణానికి స్థల దాతగా మోహిన్ ముందుకు రావడంతో.. లయన్స్ క్లబ్ భవన నిర్మాణాన్ని మండల కేంద్రంలో చేపట్టనున్నట్టు తెలిపారు. అనంతరం నూతన చైర్మెన్‌ను సన్మానించారు. అలాగే వట్‌పల్లి లయన్స్ క్లబ్ తరఫున ఆయా పట్ట ణాలకు చెందిన అతిథులను శాలువాలతో సన్మానించారు ,ఈ కార్యక్రమంలో జోగి పేట, నర్సాపూర్, మెదక్, పాపన్నపేట, పిట్లం నిజామాబాద్ నారాయణఖేడ్‌కు చెందిన లయన్స్ క్లబ్ చైర్మెన్లు, మాజీ చైర్మన్లు, ప్రజెంట్ జోన్ చైర్మెన్లు, పెద్దన్న, రమేష్ జోషి, తదితరులు పాల్గొన్నారు.



రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-సంగారెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నదని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆరోపించారు.సంగారెడ్డి పట్టణం లోని కొత్త బస్టాండ్ నటరాజ్ థియేటర్ వద్ద బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు మల్లేపల్లి రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్షను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోదావరి అంజిరెడ్డి హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోగా.. రైతులకు ఇస్తానన్న రెండు లక్షల రుణ మాఫీని కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ మోసం చేస్తున్నదని మండిపడ్డారు. వెంటనే రెండు లక్షల రుణమాఫీని బీసరత్తుగా ఇవ్వాలని కోరారు. అనంతరం రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులందరూ బ్యాంకుల ఎదుట రుణమాఫీ కోసం, పంటపెట్టుబడి కోసం, రుణాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. వెంటనే రుణాలను మాఫీచేసి రైతు లకు కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, కృష్ణారెడ్డి, రాజిరెడ్డి, శివకుమార్, చల్లా ప్రభాకర్ రెడ్డి, మందుల నాగరాజ్, కోసిని వాసు, రాజు గౌడ్, విజయ్ కుమార్, పుల్లంగిరి సురేందర్, మీనా గౌడ్, ద్వారకా రవి, పాపయ్య, సదానంద చారి, బుర్ర ప్రవీణ్ యాదవ్, శ్రీనివాస్, సుధాకర్, లింగమూర్తి, చరక లక్ష్మీ, పవన్, తేజస్విని, రాములు, రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీఆర్ ఆశీస్సులు తీసుకున్న పల్లా



నవతెలంగాణ-మర్కుక్

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌ను మర్కుక్ మండల పరిధిలోని ఎర్రవల్లిలో గల వ్యవసాయ క్షేత్రంలో గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆశీస్సులు తీసుకున్నారు. జనగాం నుంచి ఎమ్మెల్యేతో పాటు వచ్చిన కార్యకర్తలనుద్దేశించి కేసీఆర్ మాట్లాడారు.జనగాం నియోజకవర్గం లో పార్టీ నాయకులకు అండగా ఉండాలని కష్ట కాలంలో వెన్నంటి ఉండేవాళ్లకే పార్టీలో భవిష్యత్ ఉంటుందని కష్టాలు కలకాలం ఉండవన్నారు. అనంతరం ఆప్యాయంగా అందరితో కలసి ఫోటోలు దిగారు. ఎమ్మెల్యేతో పాటు జనగాం నియోజకవర్గం యూత్ నాయకులు ఉల్లెంగుల సందీప్, ముత్యాల దయాకర్, రావెళ్ల రవి, తిప్పారపు విజయ్, శ్రీశైలం, వంశీ, తదితరులున్నారు.

బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం



నవతెలంగాణ-జహీరాబాద్

కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజ య్ కుమార్ 53వ పుట్టినరోజును పురస్కరించు కొని జహీరా బాద్ పట్టణంలో బీజేపీ నాయకులు గొల్ల భాస్కర్, సుభాష్ రెడ్డి, విజేందర్ రెడ్డి, పూల సంతోష్ ఆధ్వ ర్యంలో గురువారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంరద్భంగా పలు వురు పార్టీ నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి పాలొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ నౌబాద జగన్నా థ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, బీజేపీ ఓబీసీ మో ర్చా రాష్ట్ర సహ కార్యదర్శి సుధీర్ బండారి, జిల్లా కార్యదర్శి అరుణా కవిలాస్, జిల్లా అధికార ప్రతినిధి బక్కయ్య గుప్తా తదితరులు పాల్గొన్నారు.

'ప్రపంచ జనాభా దినోత్సవం' సందర్భంగా ర్యాలీ



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రపంచ జనాభా నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీని సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించారు. జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి జిల్లా ఆసుపత్రికి వరకు సాగిన ఈ ర్యాలీని.. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జెండా ఊపి ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ జనాభా గణనీయంగా పెరుగుతున్నదన్నారు. ఈ విధంగా పెరగడం వల్ల మౌలిక వసతులు కొరవడి ప్రజాజీవనం స్తంభించి పోతుందన్నారు. విద్య వైద్యం ఉపాధి ఆహారం జీవనం మొదలైన అవసరాలకు పోటీ పెరిగి సమాజంలో అసమా నతలు ఏర్పడతాయన్నారు. ఇది భవిష్యత్తు తరాలకు ప్రమా దమన్నారు. అనంతరం స్థానిక డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ జి.గాయత్రీ దేవి మాట్లాడుతూ.. జిల్లాలో స్థూల ప్రత్యుత్పత్తి రేటు 1.9 ఉంద న్నారు. ఇది జాతీయ సగటు సగటులో తో పోలిస్తే చాలా తక్కువ అన్నారు. కావున సంగారెడ్డి జిల్లాలో జనాభా స్థిరీక రణ దశ కొనసాగు తుందన్నారు. ఇందుకు సంబంధించి తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించి వాటిని వాడే విధంగా క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తల ద్వారా, ఆరోగ్య సిబ్బంది ద్వారా ప్రేరణ కలిగిస్తుం దన్నారు. ఆర్థిక సంవత్సరంలో 2226 మంది టూబెక్టమి, 95 మందికి డి పి ఎల్ టూబెక్టమి, 1406 మంది ప్రైవేట్ ఆస్పత్రుల్లో టూబెక్టమి, 2464 మందికి కాపర్ టీ, 8 మంది పురుషులు ఎన్ఎస్వి ఆపరేషన్ చేయించుకొని లబ్ధి పొందారన్నారు. అంతర ఇంజక్షన్‌ను 701 మంది తీసుకొని కుటుంబ నియంత్రణ పాటిస్తున్నారన్నారు. కుటుంబ నియంత్రణలో సేవలందించిన డాక్టర్లకు ఆరోగ్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు కుటుంబ నియంత్రణ పాటించిన లబ్ధిదారులకు అవార్డులు రివార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ కర్త డాక్టర్ సంగారెడ్డి, డాక్టర్ సుశాంక్ దేశ్ పాండే, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ నాగనిర్మల, స్టాటిస్టికల్ అధికారి శ్రీనివాస్, బాజీ, మీడియా అధికారి ప్రసాద్ వీర్ ,కుమార్, శ్రీరాం సుధాకర్, రవి, శ్రీనివాస్, ఇందిరాబాయి తదితరులు పాల్గొన్నారు.



ప్రతీ ఉద్యోగికి బదిలీలు సహజమే

నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని శివంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విధులు నిర్వహించిన ఉపా ధ్యాయులు ఇటీవలే బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు గురువారం శివంపేట ఉన్నత పాఠశాల ఆవరణలో వీడ్కోలు సమావేశం నిర్వహి ంచి.. శాలువా, పూలమాలతో ఘనంగా సన్మాని ంచారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఉపా ధ్యాయులు 12 ఏండ్ల ఇక్కడి విద్యార్థులకు సేవలు అందిం చారని.. పాఠశాల అభివృద్ధికి వారు చేసిన కృషి మరువలేనిదన్నారు.

రాయికోడ్ నూతన ఎస్ఐగా కృష్ణయ్య



నవతెలంగాణ-రాయికోడ్

రాయికోడ్ నూతన ఎస్సైగా కృష్ణయ్య గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరిం చారు. గతంలో రాయికోడ్‌లో విధులు నిర్వహించిన వెంకట్ రెడ్డి సిర్గాపూర్ పోలీ స్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. కోహిర్‌లో విధులు నిర్వ హించిన కృష్ణయ్య రాయికోడ్ ఎస్ఐగా బదిలీపై వచ్చారు. వ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అన్నారు.

వట్‌పల్లి ఎస్ఐగా సంగమేశ్వర్



నవతెలంగాణ-వట్పల్లి

వట్‌పల్లి నూతన ఎస్ఐగా కే.సంగ మేశ్వర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఇక్కడ జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో డిస్ట్రిక్ స్పెషల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహించి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

'ఇంటింటా ఇన్నోవేటర్'ను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రత్యేక ఆవిష్కరణలను ప్రోత్సహి ంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేటర్ సెల్ ఏర్పాటు చేసిందని.. గృహిణి నుంచి పాఠశాలలు, కళాశా లల స్థాయి విద్యార్థులు, విద్యావే త్తలు, వ్యవసా యదారులు ఎవరైనా ఇంటింటా ఇన్నోవే టర్ కార్యక్రమ ంలో పాల్గొనవచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపా రు. గురువారం జిల్లా అధికారులతో టెలి కాన్ఫరె న్స్ నిర్వహించారు . ఈ సంద ర్భంగా ఇంటింటా ఇన్నోవే టర్ కార్యక్రమం గురించి మా ట్లాడుతూ.. స్థానిక సమస్యలను పరిష్కరించే వినూత్న ఆవిష్క రణలు పంపించే అవకాశం ఇంటింటా ఇన్నోవేటర్ కల్పిస్తుందని తెలిపారు. వినూత్న ఆవిష్కరణలు దరఖాస్తు చేసుకోవడానికి 3 ఆగష్టు 2024 చివరీ తేదీ అన్నారు. ఆగస్టు 15న జిల్లా నుంచి సెలెక్షన్ అయిన ఇన్నోవేషన్స్ ప్రదర్శింప బడతా యన్నారు. ఎంత చిన్న ఐడియా అయినా సరే ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో ఆవిష్కర ణకు అవకాశం కల్పిస్తే అద్భుత ఫలితాలు రావచ్చన్నారు. మండల ప్రత్యేకాధి కారులు, ఎంపీడీఓ, పంచ ాయతీ సెక్రటర్లు షెడ్యూల్ ప్రకారం ప్రతేక్య కార్యక్రమాలు ఏర్పాటు చేసి గ్రామాలలో అవగాహనా కార్యక్ర మాలు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిం చాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆవిష్కర ణలను ప్రోత్సహించేందుకు ఇంటింటా ఇన్నోవేటర్ సెల్ ఏర్పాటు చేసిందని,గృహిణి నుంచి పాఠశాలలు, కళ్లాశాలల స్థాయి విద్యార్థులు , హాస్టల్ విద్యార్థులు విద్యావేతలు , వ్యవసాయదారులు ఇలా ఎవ్వరైన ఇందులో పాల్గొనవచ్చున్నారు. పాల్గొనే వారి పేరు.. వయస్సు, ఫోటో, వృత్తి , చిరునామా , మండలం , జిల్లా, ఆవిష్కరణ పేరు .. ఆవిష్కరణ వివరిస్తూ 100 పదా లలో రాసి పంపాలన్నారు.ఆవిష్కరణ యొక్క 4 ఫోటోలు, ఆవిష్కరణ వీడియో 2 నిమిషాలుతోపపాటు పై వివరాలను తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్ నెంబర్ 9100678543కు ఆగష్టు 3వ తేదీ 2024. లోపు పంపిం చాలన్నారు. ఆగష్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం ఇండస్ట్రీస్ ప్రశాంత్ కుమార్, డీడీ సాంఘీక సంక్షేమాధికారి అఖిలేష్ రెడి, బీసీ సంక్షేమాధికారి జగదీష్, జిల్లా అధికారులు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, ఈడీఎం ఉదయ్, ఇంటింటా ఇన్నోవేషన్ కోఆర్డినేటర్ సాయి శ్రీజ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భద్రత కోసం 'సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్'

జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లాలో ప్రజల, పరిశ్రమ భద్రత కోసం 'సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్' సమావేశాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లా డుతూ.. సంగారెడ్డి జిల్లాలోని వివిధ రకాల పరిశ్రమలు, ఇంజనీరింగ్, మెడికల్ విద్యాసంస్థలు, మహిళ భద్రత, ట్రాఫిక్ నియంత్రణ వంటి వివిధ రకాల సమస్యల పరిష్కార సాధనే ఈ సొసైటీ స్థాపనకు గల ముఖ్య ఉద్దేశమన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఏర్పాటు చేయబడినదే ఈ 'సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్' అన్నారు. ఈ కౌన్సిల్‌లో జిల్లాలోని వివిధ రకాల పరిశ్రమలు, ఇంజనీరింగ్, మెడికల్ విద్యా సంస్థల యాజమాన్యాలు భాగస్వామ్యం కావాలన్నారు. విద్యా సంస్థలు ఎలాంటి సమస్యలున్న ముం దస్తుగా పోలీస్‌కు సమాచారం అందిస్తే.. సమస్యను జఠిలం కాకుండా చూడటం జరుగుతుందన్నారు. మహిళల భద్రత, ట్రాఫిక్ వంటి సమస్యలుంటే సొసైటీ ఫర్ సంగారెడ్డి సెకూ ్యరిటీ కౌన్సిల్ వేదికగా చర్చించుకొని, పరిష్కారించుకోవచ్చు అన్నారు. ప్రస్తుతం గంజాయి, డ్రగ్ వంటి మాదక ద్రవ్యాల వినియోగం పెరిగిందని, విద్యాసంస్థలు యాజమాన్యలు విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులు నేరస్థులుగా ఉండటానికి వీలులేదన్నారు. అనంతరం పరిశ్రమల్లో తరచు చోటు చేసుకుంటున్నా ప్రమాదాలు పరిశ్రమలు, విద్యా సంస్థలలో ఉండాల్సిన భద్రతపరమైన చర్యలను, ఫైర్ సేఫ్టీ వంటి అంశాల గురించి చర్చించారు. అదేవిధంగా రవాణా, ట్రాఫిక్ రద్దీ నివారణ, ఇండస్ట్రీస్ సెక్యూరిటి, సైబర్ నేరాలు తదితర సమస్యల నివారణ గురించి చర్చించారు. నేరాలను అదుపు చేయ డంలో, నేరాల చేదనలో ఉపయోగపడే సిసి కెమెరాలను ప్రతి పరిశ్రమల్లో, విద్యాసంస్థల్లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. పరిశ్రమల, విద్యా సంస్థల బస్ డ్రైవర్లను విధులలోకి తీసుకునే ముందుగా తప్పనిసరిగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయాలని సూచించారు. ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి ట్రాఫిక్ మార్షల్స్, ట్రాఫిక్ క్విక్ రియాక్షన్ టీమ్స్‌ను ఈ సొసైటీ ద్వారా నియమించడం జరు గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, ఎస్ఎస్ఎస్సీ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, ట్రెసరర్ యం. రమణా రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ట్రాఫిక్ రంజిత్ కిరణ్, జాయింట్ సెక్రెటరీ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ కె. రమేష్, మెంబర్స్ వెంకటేశ్వర రావ్, ఆనంద్ రావ్, సంగారెడ్డి డియస్పి సత్యయ్యగౌడ్, పటాన్‌చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, నారాయణ్ ఖేడ్ డీఎస్పీ వెంకట్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శివలింగం, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్స్ రమేష్, నవీన్, లాలూ నాయక్ సుమన్, పరిశ్రమలు, ఇంజనీరింగ్, మెడికల్ విద్యాసంస్థల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి ఎస్ఐగా రాజేష్ నాయక్



నవతెలంగాణ-మునిపల్లి

మునిపల్లి ఎస్ఐగా రాజేష్ నాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన సురేష్ బదిలీపై మర్పల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లా రు. ఆయన స్థానంలో పటాన్‌చెరువులో పనిచేసిన రాజేష్ నాయక్ బదిలీ పై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్ షణకు కృషి చేస్తానన్నారు. జూదం, అక్రమ మద్యం, అసాం ఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సాధిస్తానన్నారు. నూతన ఎస్ఐకి సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

ఏఎస్ఐ బదిలీ..



ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న బిక్షపతి బదిలీపై ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్ వెళ్లారు. ఈ సంద ర్భంగా ఆయ నను సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎక్కడ ఉన్న బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు.



కళాకారులు కష్టజీవుల పక్షాన నిలబడాలి..

నవతెలంగాణ-కొండాపూర్

కళాకారులు కష్టజీవుల పక్షాన నిలబడాలని ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి వి.యేసు అన్నారు. మండలంలోని గంగారం గ్రామంలో ప్రజాం ాట్యమండలి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యేసు హాజరై మాట్లాడుతూ... కళ కళ కోసం కాదు.. కళ ప్రజల కోసం అనే నినాదంతో ప్రజానాట్యమండలి పనిచేస్తున్న దన్నారు. నాటి స్వాతంత్ర్య పోరాట కాలం నుంచి నేటి పాల కుల వరకు.. మోసాలను అనేక రూపాల్లో ఎండగట్టి ప్రజల ను చైతన్య పరచడమే ప్రజానాట్యమండలి లక్ష్యమన్నారు. డబ్బు చుట్టూ తిరుగుతున్న ప్రస్తుత కాలంలో కళాకారుల జీవనం చాలా దుర్భరంగా ఉన్నదన్నారు. ప్రభుత్వాలు, ప్రజలు కలలను ఆదరించాలని కళాకారులను గౌరవించాల న్నారు. కళాకారులకు జీవన భృతి కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కళాకారులకు అందేవిధంగా చూడాలని కోరారు. అనంతరం కొండాపూర్ మండల నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజానాట్యమండలి అధ్యక్షులుగా టి.సుధాకర్ ఉపాధ్యక్షులుగా గాబ్రియేల్ ప్రధాన కార్యదర్శిగా వి.రాజు సహాయ కార్యదర్శిగా నాగేం దర్ కమిటీ సభ్యులుగా రామచందర్, శివ, ప్రభాకర్, విక్రమ్, అనంతరావు తదితరులు పాల్గొన్నారు.

టీజీఐఐసీ చైర్మెన్‌గా నిర్మలా జగ్గారెడ్డి









నవతెలంగాణ-సంగారెడ్డి

టీజీఐఐసీ(తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల చైర్మెన్) చైర్మెన్‌గా హైదరాబాదులో తూర్పు నిర్మల జగ్గారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు ప్పజెప్పిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి దామోదర్ రాజన ర్సింహ, మంత్రి వర్గానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞ తలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కార్పొరేషన్ అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి తూపాజీ అనంత కిషన్, కూన సంతోష్, గంగేరి శ్రీహరి, కిరణ్ గౌడ్, జార్జ్, బక్క బలరాం, సుధాకర్, వెంకట్ రాజ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రమాణ స్వీకరణ మహెూత్సవంలో పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : టీజీఐఐసి కార్పొరేషన్ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన నిర్మలా జగ్గారెడ్డిని భారీ పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ సురేష్ సెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి శాలువా పుష్ప గుచ్ఛంతో సన్మా నించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జెట్టి కుసుమ కుమార్, జయరెడ్డి, కాంగ్రెస్ నాయక ులు రమేష్ చౌహాన్, ప్రకాష్ రాథోడ్ పాల్గొన్నారు.

జహీరాబాద్ : తెలంగాణ రాష్ట్ర టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన నిర్మల జగ్గారెడ్డికి మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇన్‌చార్జి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ శుభాకంక్షలు తెలిపారు. టీజీఐఐసీ చైర్మెన్‌గా హైదరాబాద్ కార్యాలయంలో నిర్మల జగ్గారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా.. ఆమెను చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదు పాయాల చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన నిర్మల జయప్ర కాశ్‌రెడ్డిని హైదరాబాదులో కలిసి సదాశివపేట మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారా యణ, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ ఆశి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, కౌన్సిలర్ విశ్వనాథం, మాజీ కౌన్సిలర్ అరుణ్ కుమార్,ఎంపీటీసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ న్యాయవాది వైద్యనాథ్ పాటిల్‌కి సన్మానం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కోర్టులో నూతన ప్రభుత్వ న్యాయ వాదిగా నియామకమైన సీనియర్ న్యాయవాది, సంగారెడ్డి బార్ అసోసియేషన్ సభ్యులు వైద్యనాథ్ పాటిల్‌కు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాది మహమ్మద్ నిజామోద్దీన్ రషీద్ మాట్లాడుతూ.. సీనియర్ న్యాయవాది వైద్యనాథ్ పాటిల్ అపారమైన అనుభవం కలిగిన సీనియర్ న్యాయవాది అనా న్రు. వారికిప్రభుత్వ న్యాయవాదిగా అవకాశం ఇవ్వడం సం తోషకరమన్నారు. ఆయన భవిష్యత్తులో ఇంక ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా వైద్య నాథ్ పాటిల్ మాట్లాడుతూ.. యువ న్యాయవాదులకు వృత్తి పరమైన సలహాలు సూచనలు ఇవ్వడానికి తానెప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో సీని యర్ న్యాయవాదులు జి.అంజయ్య, జి.వెంకట రాములు, సి.ప్రకాష్, భగవాన్‌రావు పాటిల్, శ్రీనివాస్ నర్సాపూర్, యువ న్యాయవాదులు అక్బర్, టి.శ్రీనివాస్, యం.డి. ఖలేద్, యం.డి. అదిల్, బి. వెంకట్ రాములు, జి. శ్రీకాంత్, కె. సుభాష్ చందర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సంగమేశ్వర మందిరంలో వరుణయాగం



నవతెలంగాణ-సదాశివపేట

వర్షాలు కురవాలని సదాశివపేట బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నరసింహారావు కులకర్ణి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరం లో గురువారం శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి మహాస్వామి వారి దివ్య ఆశీస్సులతో వరుణ యాగం, ఆశ్రమ వార్షికోత్సవ ఉత్సవాలను మాడుగుల సర్వోత్తమ శర్మ సారథ్యంలో జరిపించారు. ముందుగా ఆలయంలో శివలింగానికి రుద్రాభిషేకం.. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పూజారిలీలావతి మోహన్‌రావు దంపతులతో వరుణ యాగం పూజలు నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటలకు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి పాదపూజ అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నరసింహారావు కులకర్ణి మాట్లాడుతూ.. వర్షాకాలం వచ్చి ఒక నెల రోజులు దగ్గర పడు తున్నా.. వర్షాలు పడలేదన్నారు. దాంతో లోక కళ్యాణార్థం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వరుణ యాగం నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి నరేష్ దేశ్పాండే, సత్యనారాయణ కులకర్ణి, రాజేశ్వరరావు, రంగారావు, సురేష్ కులకర్ణి, దత్తాత్రేయరావు, ఆలయ పూజారులు బి.ఎన్.శంకర్రావు, నారాయణరావు, ఆలయ కమిటీ భజన భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

నవతెలంగాణ-మద్దూరు

ప్రపంచ జనాభా దినోత్సవంను మద్దూరు మండలంలోని లద్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్టువర్ట్ సన్, ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రపంచ జనాభా దినోత్సవం గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్టు శ్యామల, హెల్త్ అసిస్టెంట్ దేవదాస్, ఏఎన్ఎం సౌందర్య, ఆశ ప్రవళిక, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



బోనాల సంబరాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

నవతెలంగాణ- గజ్వేల్ : మహంకాళి ఆలయంలో బోనాల ఉత్సవాల సందర్భంగా మహంకాలమ్మ దేవాలయం వద్ద ఏర్పాట్లు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య, కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మంకాలమ్మ టెంపుల్ వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. దేవాలయం చుట్టూ శుభ్రం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీధర్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
2
శుక్రవారం | 12 జులై 2024 | www.navatelangana.com

మంత్రులను కలిసిన ఏజిపి నాథనియల్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ఏజీపీగా నియమించినందుకు మంత్రులు దామోదర్ రాజ నర్సింహ, కోమటిరెడ్డిలను అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్(ఏజీపీ) నాథనియల్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నాథనియల్ మాట్లాడుతూ.. తనను ఏజీపీగా నియమించడానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలకు, పార్లమెంట్ నియోజక వర్గ సీనియర్ నాయకులు సిద్ధం ఉజ్వల్‌రెడ్డి, సెట్విన్ చైర్మెన్ ఎన్.గిరిధర్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ చైర్మెన్ ఎన్.గిరిధర్ రెడ్డి, న్యాయవాదులు గోపాల క్రిష్ణ, గోపాల్ ముదిరాజ్, రాఘవేందర్ నాయక్, శశికాంత్ మడపతి, మల్లేశ్, మిత్రులు సురేష్ సిరిగిరి, కల్లపల్లి రవికుమార్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

జేఎన్టీయూ కళాశాలలో తహసీల్దార్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామ శివారులో ఉన్న జేఎన్టీయూ కళాశాలలో చౌటకూర్ తహసీల్దార్ ఉషా రాణి గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. రెండ్రోజుల క్రితం కళాశాల ఫుడ్‌కు సంబంధించిన చట్నీలో ఎలుక రావడం.. ఈ ఘటనపై అధికారులతో పాటు మంత్రి దామోదర నర్సింహా కూడా స్పందించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో కళాశాలను తహసీల్దార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాలలో కూరగాయలు, ఇతర వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇక నుంచి విద్యార్థులకు మెరుగైన ఆహారం అందించాలని సూచించారు లేని యెడల సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆమె వెంట కళాశాల సిబ్బంది, వంటశాల సిబ్బంది ఉన్నారు.

జోగిపేట మున్సిపల్ కోర్టు ఏజీపీగా షంషేర్ బేగ్



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట మున్సిఫ్ కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న ఎండి. షంషేర్ బేగ్ ఏజీపీగా నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఏజీపీగా పనిచేస్తున్న హరి నారాయణ వర్మ పదవీ కాలం పూర్తయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఏజీపీగా సిఫార్సు చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తరపు కేసులను ఎలాంటి పక్షపాత ధోరణి లేకుండా కక్షిదారులకు న్యాయం చేస్తానన్నారు.

ఈనెల 20న గీతం 15వ స్నాతకోత్సవం

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం విశ్వవిద్యాలయం హైదరాబాద్ 15వ పట్టాల ప్రదానోత్సవం (స్నాతకోత్సవం) ఈనెల 20న (శనివారం) శివాజీ ఆడిటోరియంలో మధ్యాహ్నం 2.30 గంటలకు నిర్వహించనున్నట్టు గీతం హైదరాబాద్ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. వివిధ విభాగాలకు చెందిన దాదాపు 1800 మంది విద్యార్థులు పట్టాలను అందుకోనున్నట్టు తెలిపారు. ఈ 2023-24 విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, సెర్చ్,ఫార్మసీ, హ్యూమానిటీస్, ఆర్కిటెక్చర్ కోర్సులను గీతం హైదరాబాద్ ప్రాంగణంలో విజయవంతంగా పూర్తిచేసి, డిగ్రీలు పొందేందుకు అర్హత సాధించినట్టు చెప్పారు. కులపతి డాక్టర్ వీరందర్ సింగ్ చౌహాన్ పర్యవేక్షణలో జరిగే ఈ కార్యక్రమంలో గీతం అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు ఎం.శ్రీభరత్ తో పాటు ముఖ్య అతిథిగా బార్క్లేస్ బ్యాంక్ ఇండియా పూర్వ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో) రామ్ గోపాల్ పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో అత్యాధునికంగా అభివృద్ధి చేసిన సదుపాయాలను రామ్ గోపాల్ ప్రారంభిస్తారని తెలిపారు.గీతం 15వ పట్టభద్రుల దినోత్సవానికి సంబంధించిన మరింత సమాచారం కోసం గీతం వెబ్ సైట్ www.onem.eduను సందర్శించాలని సూచించారు.

జహీరాబాద్ పట్టణ ఎస్ఐగా కాశీనాథ్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణ ఎస్ఐగా జి.కాశీనాథ్‌ను నియమిస్తూ జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు ఉన్న ఎస్ఐ పి.లక్ష్మారెడ్డి పటాన్చెరుకు బదిలీ అయ్యారు. అలాగే చిరాక్‌పల్లి ఎస్సైగా రాజేందర్ రెడ్డి, ఝరాసంఘం ఎస్ఐగా టి.నరేష్, రాయికోడ్ ఎస్ఐగా కృష్ణయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాశీనాథ్ ఇదివరకు చిరాకుపల్లి ఎస్ఐగా జహీరాబాద్‌లో విధులు నిర్వహించారు.

జోగిపేట ఎస్ఐగా పాండు బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట ఎస్ఐగా పాండు గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు వరకు ఇక్కడ పనిచేసిన అరుణ్‌కుమార్ గౌడ్‌ను కోహిర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో సంగారెడ్డి వీఆర్‌లో ఉన్న పాండును జోగిపేటకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.



రోడ్డు ధ్వంసం చేసిన పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-జిన్నారం

ఊట్ల-మంగంపేట రహదారిని ధ్వంసం చేసినఆజాద్ ఇంజనీరింగ్ పరిశ్రమపై తగిన చర్యలు తీసుకోవాలని మంగంపేట గ్రామస్తులు డిమాండ్ చేశారు. గురువారం హిటాచి యంత్రంతో ఆజాద్ ఇంజనీరింగ్ పరిశ్రమ వర్గాలు రోడ్డును జంక్షన్ చేశారంటూ పరిశ్రమ వర్గాలపై తీవ్రంగా మండిపడ్డారు. వెంటనే గ్రామస్తులంతా అక్కడికి చేరుకుని ధ్వంసం చేసిన రోడ్డును మళ్లీ చక్కదిద్దారు. ఈ అంశమై జిన్నారం ఎంపీఓ సంతోష్‌కుమార్, స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితర అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు చేసి.. రోడ్డు ధ్వంసమైన ప్రాంతానికి పిలిపించారు. స్థానికంగా 55 సర్వే నెంబర్లు మంగపేట-ఊట్ల లింకు రోడ్డు ధ్వంసం చేసిన ఆజాద్ ఇంజనీరింగ్ పరిశ్రమపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మంగపేట మాజీ సర్పంచ్ ప్రశాంతి నరేందర్, మాజీ ఉపసర్పంచ్ నాగరాజు, నాయకులు లక్ష్మణ్ భార్గవ్ మంగపేట గ్రామస్తులు పాల్గొన్నారు.



బీహెచ్ఈఎల్‌లో పెద్దమ్మ తల్లికి తొలి బోనం

నవతెలంగాణ-రామచంద్రాపురం

ఆషాడమాసం బోనాల పండుగ సందర్భంగా భెల్ టౌన్షిప్‌లోని పెద్దమ్మ తల్లి అమ్మవారికి గురువారం తెల్లాపూర్ మున్సిపాల్టీ కుమ్మర మహిళా సంఘం ఆహ్వానం మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ హాజరై బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి కాటా సుధ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రజానాట్యమండలి నూతన కార్యవర్గం ఎన్నిక





నవతెలంగాణ-కొండాపూర్

ప్రజానాట్యమండలి కొండాపూర్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. మండలాధ్యక్షులుగా టి. సుధాకర్, ఉపాధ్యక్షులుగా ఎం.గబ్రి యేల్, ప్రధాన కార్యదర్శిగా రాజు, కమిటీ సభ్యులుగా నాని,శివ, ప్రభాకర్, విక్రమ్, అనంతరావు ఎన్ని కయ్యారు. ఈ సందర్భంగా టి.సుధాకర్ మాట్లాడుతూ.. తనను గుర్తించి అంతటి అవ కాశాన్ని ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు అండగా నిలుస్తూ.. ప్రజల కష్టాన్ని పాటల రూపంలో ప్రభుత్వానికి వినిపిస్తూ.. ప్రజల పక్షాన నిలబడతానన్నారు.

మున్సిపల్ కమిషనర్ శానిటేషన్‌పై దృష్టిపెట్టాలి

- ప్రతిరోజు ఉదయం వార్డుల్లో పర్యటించాలి
- ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవాలి
- కుక్కల దాడులు అరికట్టాలి.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- శానిటేషన్ పరిస్థితిపై కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆగ్రహం



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో శానిటేషన్ పరిస్థితిపై జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డు, ప్రధాన కూడలల్లో, చర్చి సమీపంలోని వార్డుల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోవడంపై కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి పట్టణంలో శానిటేషన్ పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైందన్నారు మున్సిపల్ కమిషనర్ ఉదయమే వార్డులో పర్యటించాలన్నారు. వార్డులో పర్యటించి ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకోవాలన్నారు. తాగునీటి సమస్యలు, పారిశుధ్య సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. పారిశుధ్య ఆటోలు పట్టణంలోని అన్ని వార్డులు కవర్ చేయాలని, ప్రతి వార్డుకు ఆటోలు తిరగాలన్నారు. ప్రతీ ఇంటి నుంచి తడిపొడి చెత్త వేరుచేసి సేకరించాలన్నారు. ఎవరైనా రోడ్లపై చెత్త వేస్తే జరిమానా విధించాలని అధికారులు ఆదేశించారు. ఇంటింటికి తిరిగి చెత్త సేకరించాలి చెత్తను ఆటోలో వేయకుండా రోడ్లపై వేసేవారిపై కఠినంగా వ్యవహరించా లన్నారు. దాబా హోటల్స్, చికెన్ సెంటర్లు వేస్టేజిని రోడ్లపై పారేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు . అలా చెత్త వేసేవారిని గుర్తించి ఐదు నుంచి పదివేల వరకు జరిమానా విధించాలన్నారు. పట్టణంలో కుక్కలు రెండోసారి బాలుడిపై దాడి చేసి గాయపరచడం పట్ల.. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. మళ్లీ జరిగితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కుక్కల పాపులేషన్ తగ్గించడానికి చర్యలుతీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వీధి కుక్కలు ఎక్కువగా తిరిగే వార్డుల్లో వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. పట్టణంలో కుక్కల దాడులు అరికట్టాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. మున్సిపాలిటీ వార్డులలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలని, బ్లీచింగ్ ఆయిల్ బాల్స్ ఫాగింగ్ ఏర్పాట్లతో దోమల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.ఈ సమీక్షలో జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి రవీంధర్ ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ ప్రసాద్ చవాన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు, ఎన్‌జి ఓ లు తదితరులు పాల్గొన్నారు.



ఖేడ్ న్యాయవాదుల నిరసన

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

సిద్దిపేట జిల్లా కోర్ట్ న్యాయవాది రవికుమార్‌పై పోలీస్‌ల దాడిని నిరసిస్తూ సంగారెడ్డి జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ పిలుపుమేరకు గురువారం నారాయణఖేడ్ గౌరవ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సారెడ్డి మాట్లాడుతూ.. దాడి చేసిన పోలీస్‌లపై చట్టపరమైన చర్యలు తిసుకోవాలని డిమాండ్ చేశారు ఈ నిరసనలో న్యాయదులు మారుతిరెడ్డి, బోజిరెడ్డి, నర్సింహారావు, లక్ష్మన్ రావు, సాయిలు, సుధాకర్, విష్ణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించిన ఎస్పీ



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా బేసిక్ ట్రైనింగ్‌లో భాగంగా డీటీసీ(జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్)లో శిక్షణ పొందుతున్న ట్రైనీ కానిస్టేబుల్స్‌తో ఎస్పీ మాట్లాడుతూ.. ఈ 9నెలల బేసిక్ ట్రైనింగ్ మానసికంగా, శారీరకంగా దృఢంగా చేస్తుందని.. సర్వీసు మొత్తం ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడుతుందన్నారు. ట్రైనీ కానిస్టేబుల్స్ అందరు ఇన్స్ట్రక్టర్స్ చెప్పిన లా-క్లాస్‌లను శ్రద్ధగా విని, గ్రౌండ్‌లో బాగా ప్రాక్టీస్ చేయాలని సూచించారు. ఈ ట్రైనింగ్ ద్వారా డైలీ విధుల్లో ఎదురయ్యే సమస్యలను ఏవిధంగా అధిగమించాలని, అత్యవసర, విపత్కర సమయాల్లో సైతం ఏ విధంగా నిలబడలనే ధైర్య సాహసాలను నింపుతుందన్నారు. ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి చేసి ఫైనల్ పరీక్షల్లో ఉత్తీర్ణత పొంది.. ఆయా జిల్లాల్లో సమర్ధవంతంగా విధులు నిర్వహించి, జిల్లా, రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ట్రైనీ కానిస్టేబుల్స్ ఒక్కొకరితో మాట్లాడుతూ.. వారికి ఏమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు,అనంతరం డీటీసీ ప్రిన్సిపాల్, డ్రిల్, లా-క్లాస్ ఇన్స్ట్రక్టర్స్‌తో మాట్లాడుతూ..ట్రైనీ కానిస్టేబు ల్స్‌కు నాణ్యమైన శిక్షణను అందించాలని రోజు గేమ్స్‌లో అందరు పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. అనంతరం ట్రైనీ కానిస్టేబుల్స్‌తో కలిసి బోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డీటీసీ ప్రిన్సిపాల్, అదనపు ఎస్పీ ఎ.సంజీవరావ్, వైస్.ప్రిన్సిపాల్, డీఎస్పీ రమేష్, చీఫ్ డ్రిల్ ఇన్స్ట్రక్టర్ ఆర్ఐ శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ



నవతెలంగాణ-కొండాపూర్

సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగ నిలుస్తుందని టీఎస్‌హెచ్‌డీసీ మాజీ చైర్మెన్, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా మండలంలోని అనంతసాగర్ గ్రామంలో గురువారం జరిగిన దుర్గామాత బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామదేవతలను తమ ఇంటి ఆడపడుచుగా భావించి పూజించే విశిష్టమైన సంప్రదాయం కేవలం తెలంగాణకే సొంతమన్నారు. ఆషాడమాసంలో నీటి కాలుష్యంతో వ్యాధులు, రోగాల బారిన పడకుండా, తమను కాపాడాలని అమ్మవారికి ప్రతిరూపాలైన గ్రామదేవతలు దుర్గామాత, పోచమ్మ, ఎల్లమ్మ, మైసమ్మలకు బోనాలు నివేదిస్తారన్నారు. అనంతరం దుర్గామాత ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ ఇంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎం.విటల్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రాములు, భూపాల్ గౌడ్, శ్రీకాంత్, సంగమేశ్వర్ గౌడ్, నిజాంపురం అనిల్, ఆనందం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తితో ఆర్థికంగా బలోపేతం



నవతెలంగాణ-ఝరాసంగం

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో మహిళాశక్తి పేరుతో ఆదాయం సమకూరే కార్యక్రమాలను చేపట్టడాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని డీపీఎం జయశ్రీరాజ్ అన్నారు. ఝరాసంగం మండల కేంద్రంలోని పేదరిక నిర్మూలనా సంస్థ కార్యాలయంలో సిబ్బందితో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా శక్తి ప్రోగ్రాంలో భాగంగా మండలానికి 9 యూనిట్లు మంజూరయ్యాయన్నారు. అందులో మహిళా శక్తి క్యాంటీన్1, డైరీ యూనిట్లు 70, పేరటి కోళ్ళ పెంపకం 50, మదర్ యూనిట్ 1, మైక్రో ఇంటర్‌ప్రైజెస్ 541, ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్ 1, కస్టమర్ హియరింగ్ సెంటర్ 1, స్టిచింగ్ సెంటర్ 2, మిల్క్‌పార్లర్ 1 ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమాలను నిర్వహించడానికి ఉత్సాహం ఉన్న ఎస్‌హెచ్‌జీలు లేదా కామన్‌ఇంట్రెస్టింగ్ గ్రూప్(సీఐజీ)లను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని సిబ్బందికి సూచించారు. మంజూరైన యూనిట్ల వివరాలను స్థానిక ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్ళి ముందుకు పోవాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఎం బాలక్రిష్ణ,సీసీలు మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి,నర్సమ్మ, ఎమ్ఎస్ అధ్యక్షురాలు తుల్జమ్మ, కోశాధికారి సంగీత పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్స్‌లో తనిఖీలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్‌లోని రంజోలు 6, 2 అంగన్వాడీ సెంటర్లలో శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి లలిత కుమారి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. సెంటర్లలో ఉన్న ప్రతీ లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. పిల్లలకు సరైన సమయంలో ఆహారం అందించి, సెంటర్స్‌లో నమోదు శాతన్ని పెంచాలని సూచించారు. ఈసీసీ డే ట్రైనింగ్‌లో పాల్గొని గ్రామస్థాయిలో అంగన్వాడీ సేవలను అందించాలని తెలపారు. గ్రామస్థాయిలో మహిళలు, బాలికలకు సంబంధించి సమస్యలు గ్రామస్థాయి సమావేశాల్లో పరిష్కరించాలని సూచించారు. పిల్లల దత్తత, షెల్టర్ హోమ్స్ గురించి, బాల్య వివా హాలు నిర్మూలన, బాల కార్మికుల నిర్మూలన, అక్రమ రవాణా విషయంలో అందరూ బాధ్యత వహించాలని సూచించారు. ట్రైనింగ్‌లో ప్రతీ విషయాన్ని చక్కగా నేర్చుకొని అంగన్వాడీ సెంటర్ల అభివృద్ధికి సహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ సీడీపీఓ సునిత, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ పల్లవి, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

అమీన్‌పూర్ మున్సిపాల్టీ అభివృద్ధే లక్ష్యం

- చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి
- మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహణ
- మౌలిక వసతుల కోసం రూ.14.50 కోట్లకు ఆమోదం



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపాల్టీ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి తెలిపారు. గురువారం మున్సిపల్ సర్వసభ్య సమావేశాన్ని మున్సిపల్ కమిషనర్ ఎ.జ్యోతిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాల్టీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ సాధారణ నిధుల నుంచి రూ.14.50 కోట్లను కేటాయించారు. మౌలిక వసతుల నిర్వహణ, రోడ్లు, శానిటేషన్, పనుల నిర్వహణ, హరిత హారం తదితర ప్రతిపాదనలతో పనులు చేపట్టేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. వార్డుల్లోని సమస్యలను కౌన్సిలర్లు చైర్మెన్ దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్ సంబంధిత సమస్యలు, రోడ్లు, యూజీడీ, వైకుంఠ ధామాలకు సంబంధించిన అంశాలను లేవనెత్తారు. సంబంధిత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి అధికారులను ఆదేశించారు. మున్సిపాల్టీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం అంద రిపైనా ఉందన్నారు. ప్రజా సమస్యలను వెంటవెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని కౌన్సిలర్లను కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఈఈ వెంకటరమణ, మున్సిపల్ ఆర్ఓ ఈ.వెంకటరామయ్య, విద్యుత్ ఏఈ మణికంఠ, వెంకటరాంరెడ్డి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల పట్టివేతకు జాగిలాలతో తనిఖీలు



నవతెలంగాణ-మునిపల్లి

మాదకద్రవ్యాలు పట్టుకునేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక శిక్షణ పొందిన జాగిలాలతో గురువారం కంకోల్ టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహించారు. మాదకద్రావ్యాలను పట్టుకునేందుకు జాగిలాలు ఎంత గానో ఉపయోగపడుతాయని ముని పల్లి ఎస్సై రాజేష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా నిర్వహిస్తున్న వెహికల్స్ చెకింగ్‌లో జాగిలాల సేవలు అద్భుతంగా ఉన్నాయన్నారు. అలాగే గంజాయి, నార్కోటిక్ డ్రగ్, ఓపియం, ఆల్ప్రాజోలం వంటి మాదక ద్రవ్యాల మూలాలు లేకుండా చేయడానికి, జిల్లా నుండి అక్రమ రవాణా జరగకుండా జిల్లా పోలీసు శాఖ విస్తృత స్థాయిలో వెహికిల్ చెక్కింగ్స్, స్పెషల్ డ్రైవ్స్ చేపడుతున్నట్టు చెప్పారు. మాదక ద్రవ్యాల ఉనికిని కనుగొనడానికి స్నిఫర్, నార్కోటిక్, ఎక్స్ప్లోసివ్స్‌ను నివృత్తి చేయగల సామర్థ్యమున్న జాగిలాల సేవలను వినియోగి స్తున్నట్టు తెలిపారు. గంజాయి పండించినా, అక్రమ రవాణ చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరైనా ఈ చర్యలకు పాల్పడితేఎస్-న్యాబ్ నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంటా యన్నారు.

భేల్‌లో ఏఐటీయూసీ సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం భెల్‌లో భెల్ వర్గస్ యూనియన్ ఏఐటీయూసీ సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించారు. రాష్ట్ర ఏఐటియుసి అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ రిటర్నింగ్ అధికారిగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కృష్ణం రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహేశ్వర్ బాబు, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ గా మోహన్, ప్రధాన కార్యదర్శిగా వినోద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ లు గా యాదిరెడ్డి, రాజ్ కుమార్ బాబు, రాజ్ కుమార్, మొహమ్మద్ ఖాన్, జాయింట్ జనరల్ సెక్రటరీ గా సతీష్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా హరిసింగ్, నర్సింలు, అంక రాజు, షైక్ మున్న, మధుకుమార్, కోశాధికారిగా శ్రీనివాస్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కృష్ణంరాజు మాట్లాడుతూ.. నూతన కార్యవర్గం ఎల్లప్పుడూ కార్మికుల శ్రేయస్సు కోసం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో భేల్ పరిశ్రమలో ఉద్యోగాల కల్పన కోసం కృషి చేస్తానన్నారు. తమ కార్మిక సంఘంలో ఉన్న చిన్న చిన్న సమస్యలు పరిష్కరించుకొని అందరిని కలుపుకొని కార్మికుల అభివృద్ధి కోసం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నర్సింలు, జిల్లా అధ్యక్షులు సాయిలు, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కార్యదర్శి వెంకటరాజం పాల్గొన్నారు.

పిల్లలు కావడం లేదనే మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-మునిపల్లి

పిల్లలు కావడం లేదనే మనస్తాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండలంలోని బుదేరాలో గురువారం జరిగింది. మునిపల్లి ఎస్ఐ రాజేష్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం గురుజువాడ గ్రామానికి చెందిన గడ్డం రమేష్(35)కు, మునిపల్లి మండలం బుదేరా గ్రామానికి చెందిన మమతతో పదేండ్ల క్రితం వివాహమైంది. గత కొంతకాలంగా రమేష్ తన అత్తగారి ఇళ్లైన బుదేరాలోనే ఉంటున్నాడు. కాగా వారికి సంతానం లేకపోవడంతో రమేష్ తీవ్ర మనస్తాపానికి గురై.. బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే మూడ్రోజుల క్రితం పనికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిన అతడు.. సాయంత్రం అయినా తిరిగి ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల, బంధువుల వద్ద కుటుంబ సభ్యులు వెతికారు. అయినప్పటికీ ఆచూకి లభించలేదు. బుదేరా గ్రామ శివారులో వెతకగా ఓ బావిలో శవమై కనిపించాడు. కాగా మృతుని భార్య మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపారు.

ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-మెదక్ టౌన్



క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ మెదక్ స్టేడియంలోని ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్ట్రాంగ్ రూమ్ రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేస్తూ, సీసీటీవీల పర్యవేక్షణ, సెక్యూరిటీ పగడ్బందీగా నిర్వహించాలని మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాలకు సంబంధించి కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్స్ భద్రపరచారన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్ శ్రీనివాసరావు, సంబంధిత రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. శివంపేట మండల పరిధిలోని శభాష్ పల్లి గ్రామానికి చెందిన అయ్యగారి సునీతకు నిమ్స్ ఆస్పత్రిలో గుండె ఆపరేషన్ నిర్వహించడం కోసం సీఎం సహాయ నిధి నుంచి రూపాయలు రెండు లక్షల 50 వేల ఎల్‌వోసి పత్రాన్ని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎల్ఓసి పత్రాన్ని బాధితులకు రాజిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఆవుల రాజిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండలం కాంగ్రెస్ నాయకులు నవీన్ గుప్తా, చింతల కర్ణాకర్ రెడ్డి, బండారి గంగాధర్, వరాల గణేష్, ప్రశాంత్, నాగేష్, నర్సింలు, యాదగిరి, సత్యనారాయణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్ టౌన్

జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారి వీధుల్లో భాగంగా జిల్లా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. గురువారం జిల్లా కలెక్టర్ మెదక్ జిల్లా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులు సిబ్బంది పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ నిర్వహణ సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. అంకితభావంతో విధులు నిర్వహించాలని వివిధ సమస్యలపై కార్యాలయానికి వచ్చే ప్రజలకు సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-టేక్మాల్

మండల కేంద్రమైన రైతు వేదిక వద్ద శుక్రవారం ఉదయం 11 గంటలకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నట్టు తహసీల్దార్ కృష్ణ తెలిపారు. మండల పరిధిలోని 29 గ్రామపంచాయతీలో ఇటీవల పెళ్లి అయినా 97 మందికి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు వచ్చాయని ఈ చెక్కుల పంపిణీ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో నిర్వహింస్తామన్నారు. ఇది వరకే ఆయా లబ్ధిదారులకు సమాచారం అందించామన్నారు. లబ్ధిదారులు సకాలంలో వచ్చి చెక్కులను తీసుకొని వెళ్ళాలని కోరారు .


జూదరుల అరెస్టు

నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధి ఎలుక పల్లి గ్రామ శివారులో యశ్వంత రావు పేట గ్రామానికి వెళ్లే దారి పక్కన అటవీ ప్రాంతంలో మండల కేంద్రానికి చెందిన పదిమంది వ్యక్తులు జూదం ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు గురువారం సాయంత్రం మెదక్ జిల్లా స్పెషల్ పార్టీ పోలీస్ వెల్దుర్తి ఎస్సై నవత గౌడ్ పోలీస్ సిబ్బందితో కలిసి పక్క ప్లాన్ ప్రకారం పట్టుకొని అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించి గమ్మింగ్ యాక్ట్ కేసు నమోదు చేశారు. ఎస్ఐ నవత గౌడ్ తెలిపారు. సంఘటన స్థలములో రూ.14వేల రూ.250లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా ఎవరైనా పేకాట జూదం ఆడినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పేకాట జూదం గంజాయి వంటి వాటికి అలవాటు పడి కుటుంబాలను చిందరవందర చేసుకోవద్దని సూచించారు. ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి బ్రతకడానికి మార్గాలను సూచిస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఇతరులకు భంగం కలగకుండా తన పని తాను చేసుకుంటూ కుటుంబాలను చక్కటి మార్గంలో ఇతరులకు ఆదర్శ ప్రాయంగా సమాజం లో తల ఎత్తుకొని బ్రతకాలని సూచించారు.

మైరాడా ఆధ్వర్యంలో పొలంబడి

నవతెలంగాణ-మనోహరాబాద్



డ్రై డీఎస్ఆర్ పద్ధతిలో వరి సాగు విదానంపై మైరాడా ఎన్‌జీవో సంస్థ రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐటీసీ-ఎంఎస్‌కె సౌజన్యంతో మైరాడా ఎన్‌జీవో సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని గౌతోజిగూడ గ్రామంలో రైతులకు వరి సాగు విదానంలో పద్ధతులపై అవగాహన కల్పించారు. మైరాడా ఎన్‌జీవో ఆధ్వర్యంలో క్లైమార్ట్ స్మార్ట్ అగ్రికల్చర్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఇందులో బాగంగా డ్రై డీఎస్ఆర్ పద్ధతిలో వరి సాగు విదానంపై రైతులకు పొలంబడి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అదే విధంగా చెరువు కట్టల పునరుద్దరణ, పూడికతీత పనులను చేపడుతున్నట్టు తెలిపారు. ఈ పనులను వీక్షించేందుకు ఐటీసీ ఎంఎస్‌కె హెచ్‌వో విజయవర్ధన్‌రెడ్డి, మంజునాద్, జయప్రకాష్‌లు హజరైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైరాడా ఎన్‌జీవో ప్రతినిధులు, గ్రామ రైతులు బాబు, పంచమి రేణుకుర్, మహేష్, వెంకటేస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలో పీహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది యాదయ్య, పౌలు, కమల, వెంకటేశం, రమాదేవి, సంతోష, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు,పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు

నవతెలంగాణ-మెదక్ టౌన్



అక్రమ నిర్మాణలను తొలింగిచాలని 28 వార్డు ప్రజలు యవకులు గతంలో మొరపెట్టుకున్నారని, మళ్ళీ ఇప్పుడు అక్రమ నిర్మాణం చేపడుతున్నారని కాలనీ యవకులు గురువారం మెదక్ మున్సిపాల్ కమిషనర్ జానకిరామ్ సాగర్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్‌కు ఫిర్యాదు చేశారు. 28 వార్డులోని ఎల్‌ఐసీ కార్యాలయంకు కూరగాయల మార్కెట్‌కు ప్రభుత్వ పాఠశాలకు ముఖ్యమైన రహదారి రద్దీ ఉండే ప్రదేశం రోడ్డు పక్కన ఖాళీ స్థలంలో నిర్మాణం చేస్తున్నారని, గతంలో మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారికి వినతి పత్రం అందజేశామన్నారు. ఈ స్థలాములో వున్న నిర్మాణం ఫిబ్రవరిలో కూల్చి వేశారు. మళ్లీ ఇప్పుడు నిర్మాణం మొదలు పెట్టారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిర్మాణాన్ని ఆపివేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నవీన్, కిషోర్, లక్ష్మణ్, బాల గౌడ్, అశోక్, శంకర్ ప్రశాంత్ గౌడ్, కార్తీక్, అర్జున్ కృష్ణ, బాల్ రాజ్ ఉన్నారు.

గేదెల దొంగ అరెస్టు



నవతెలంగాణ-నార్సింగి

గ్రామాలలో గేదెలను దొంగలించిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దిన్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మీడియాతో మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన బొండ్ల రాకేష్ ఈ నెల 6న నర్సంపల్లి శివారు వద్ద గల తన వ్యవసాయ పొలం వద్ద రాత్రి గేదెను కట్టి ఉంచి మరుసటి రోజు ఉదయం వెళ్లి చూడగా తన గేదేను ఎవరో దొంగిలించినట్టు తెలుసుకుని నార్సింగి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన ఎస్ఐ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేసారు. ఇదిలా ఉండగా గురువారం ఉదయం మండల పరిధి వల్లభాపూర్ కూడలి వద్ద ఒక వ్యక్తి అనుమానాస్పదంగా ఐదు గేదెలను తోలుకుని వెళుతూ కనిపించాడు. అనుమానం వచ్చిన పోలీసులు ప్రశ్నించగా పారిపోవడానికి ప్రయత్నించాడు. పోలీసులు వెంబడించి అతన్ని అరెస్టు చేసి విచారణ చేపట్టగా తన పేరు బత్తుల భూపతి, చెన్నాయి పల్లి నివాసి అని, చిన్న శంకరంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగాయిపల్లిలో రెండు, మడూరు గ్రామంలో ఒకటి, మీర్జాపల్లిలో ఒకటి, నర్సంపల్లి శివారులో ఒకటి మొత్తం ఐదు గేదెలను దొంగిలించాడని తెలిపాడాన్నారు. గురువారం దౌల్తాబాద్ అంగడిలో వాటిని విక్రయించడానికి తరలిస్తుండగా పట్టుకున్నమని తెలిపారు. చిన్న శంకరంపేట్ పరిధిలో దొంగిలించిన గేదెలను అక్కడి స్టేషన్ కు తరలించామని, బొండ్ల రాకేష్‌కు అతని గేదేను అప్పగించి, గేదెల దొంగ భూపతిని మెదక్ కోర్టు హాజరుపరచగా జిల్లా న్యాయమూర్తి రిమాండ్‌కు తరలించారని ఎస్ఐ వివరించారు.

ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ

నవతెలంగాణ-నిజాంపేట్



మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామంలో సామాజిక తనిఖీలో భాగంగా తనిఖీ బృందం సభ్యులు గత సంవత్సరం చేసిన ఉపాధి హామీ పనుల కోపులను కొలతలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల కింద మైసమ్మ చెరువులో పూడిక పనులు తీశారని, అట్టి పనులను తనిఖీ బృందానికి చూయించడం వల్ల చేసిన పనులను కొలతలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గీతాంజలి, తనిఖీ బృందంతో పాటు గ్రామ పరిశుద్ధ కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్ మహంకాళి, తదితరులు పాల్గొన్నారు.

అధిక రాబడి పొందే పంటలను ప్రోత్సహించాలి

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ- కొల్చారం

రైతులు అధిక రాబడి పొందే పంటలను ప్రోత్సహించాలని, జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంగా ముందుకు పోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం కొల్చారం మండలం రైతు వేదికలో వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులకు ఆయిల్ ఫామ్ సాగు విధానంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తూ రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలన్నదే లక్ష్యంగా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎక్కువ గిరాకీ ఉన్న సేవలను రైతులకు అందించి, ప్రకృతికి నష్టం వాటిల్లకుండ వ్యవసాయాన్ని జీవనోపాధి నుంచి వ్యాపారాత్మకంగా చేసుకునేందుకు చేయూతనిచ్చి తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఉత్పత్తి ఖర్చు తగ్గించి రైతుల వ్యవసాయ రాబడిని పెంచి రైతులలో చైతన్యం కల్పించాలన్నారు. రైతుల యొక్క పెట్టుబడి ఖర్చులు తగ్గిస్తూ ఆదాయం పెంపొందించే మార్గాలపై దృష్టి సారిస్తూ క్షేత్రస్థాయిలో పనిచేసేటు వంటి వ్యవసాయ శాఖ అధికారులు నిబద్ధతతో పనిచేస్తూ రైతుల యొక్క ఆదాయం పెంచుతూ దేశం యొక్క అభివృద్ధిలో వ్యవసాయ పాత్ర పెంపొందించే విధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వ్యవసాయ విస్తీర్ణాధికారి రైతు వేదికలలో నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ తన క్లస్టర్ పరిధిలో గల గ్రామాలను పర్యటిస్తూ పర్యటన వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలిపే విధంగా సూచికలను ఏర్పాటు చేయాలని తప్పనిసరిగా ప్రతి రైతు వేదిక క్లస్టర్ పరిధిలో 20 మంది రైతులతో సేంద్రియ సాగు విధానం చేపట్టాలని బ్యాంకులో రుణాలు పొందలేని రైతుల వివరాలను సేకరించి వారికి సంబంధిత బ్యాంకు అధికారులతో మాట్లాడి రుణాలు మంజూరు అయ్యేవిధంగా రైతులకు తోడ్పాటు అందించాలని చెప్పారు. ఉత్తమ పద్ధతులు పాటిస్తున్నటు వంటి రైతులను ఎంపిక చేసి మిగతా రైతులకు ఆదర్శప్రాయంగా ఉండే విధంగా వాళ్ళు చేసిన పద్ధతులను మిగతా రైతులు పాటించే విధంగా కృషి చేయాలన్నారు. రైతు భరోసా రైతు బీమా పీఎం కిసాన్ పంటల నమోదు వరి కొనుగోలు ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపు వంటి కార్యక్రమాల్లో వ్యవసాయ విస్తారణ అధికారులు చురుకుగా పాల్గొంటూ రైతులకు



ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని వివరించారు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఎప్పటికప్పుడు మండల వ్యవసాయ అధికారులు సహాయ సంచాలకులు తమ పరిధిలో గల మండలాలు, డివిజన్లలో ఫర్టిలైజర్ దుకాణాలను విస్తృతంగా తనిఖీ నిర్వహిస్తూ ఎట్లాంటి ఎరువుల కొరత లేకుండా చూడాలని రైతులకు సరిపడా ఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు అగ్రో రైతుసేవా కేంద్రాలు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు , ప్రైవేటు దుకాణాల ద్వారా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు సరిపడా ఎరువులు వచ్చే విధంగా ఎప్పటికప్పుడు రాష్ట్రస్థాయి అధికారులకు నివేదికలు పంపిస్తూ క్షేత్రస్థాయిలో ఎలాంటి ఎరువుల కొరత లేకుండా చూడాలని మండల వ్యవసాయ అధికారులకు, సహాయ సంచాలకులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ గోవిందు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నర్సయ్య, ఆయిల్ ఫామ్ సాగుపై రాష్ట్ర ప్రత్యేక అడ్వైజర్ శ్రీరంగనాయకులు, మార్క్ ఫెడ్ జిల్లా అధికారిని తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి

- అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మెదక్ టౌన్



గురువారం మెదక్ పట్టణంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు విస్తృతంగా పర్యటించారు. ముందుగా 8,9వ వార్డు వద్ద పోస్టల్ డిపార్ట్మెంట్, క్వార్టర్స్ ప్రజల రహదారి సమస్యను సంబంధిత మున్సిపల్ కమిషనర్ పోస్టర్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి పరిశీలించి అధికారులు సమన్వయంతో వ్యవహరిచాలని అన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచన చేస్తూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా రహదారి అనేది తప్పనిసరిగా ఉండాలని పోస్టల్ డిపార్ట్మెంట్ క్వార్టర్స్ సమాంతరంగా గోడ నిర్మించి ప్రజలకు రహదారి కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించిన వెంటనే పని ప్రారంభించారు. అనంతరం మెదక్ ఐసీడీఎస్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి సిబ్బంది విధులకు హాజరు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది విధులలో అలసత్వం వహిస్తే సహించేది లేదని క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. బాలల సదనాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించారు. పిల్లలతో మాట్లాడుతూ పిల్లల విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు. నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని మెనూ విషయంలో రాజీ పడకూడదని ప్రభుత్వ ఆదేశాలు తూచా తప్పకుండా పాటించాలని సంబంధిత ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో పాటు మెదక్ మున్సిపల్ కమిషనర్ జానకిరామ్, మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్, పోస్టల్ డిపార్ట్మెంట్ సూపరిండెంట్ శ్రీహరి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయరాదు

- చెత్తను బహిరంగ ప్రదేశంలో వేసిన దుకాణదారులకు జరిమానా

నవతెలంగాణ-మెదక్ టౌన్



మెదక్ పట్టణంలో బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ గ్లాసులు కాల్చుతూ పర్యావరణానికి చుట్టుప్రక్కల వారి ఆరోగ్యానికి హాని కలిగిస్తున్న నేపథ్యంలో భద్రకాళి వైన్స్‌కు రూ.5 వేలు జరిమానా అలాగే చెత్తను చెత్త బండికి ఇవ్వకుండా షోరూం పక్కనగల ఖాళీ ప్రదేశంలో చెత్తను కాల్చిన హుండాయ్ షోరూంకు రూ.5000 లు మొత్తంగా రూ.10000లు జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఎవరైనా చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేసినట్లయితే జరిమానా విధించడమే కాకుండా వారిపై మున్సిపల్ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడునని తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరు చెత్తను బయట పడేయకుండా చెత్త బండికి ఇవ్వాలని అలా కాకుండా ఇష్టారీతిన రోడ్లమీద కానీ బహిరంగ ప్రదేశాల్లో గాని చెత్తను వేసిన చెత్తను కాల్చిన చట్టరీత్య నేరం అయినందున ప్రజలందరూ కూడా సహకరించి చెత్తని చెత్త బండికి ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, వార్డ్ ఆఫీసర్లు నవీన్, నాగరాజు, మున్సిపల్ సిబ్బంది, లక్ష్మణ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులను దూషిస్తే సహించేది లేదు

- మండల అధ్యక్షుడు మైలారం బాబు

నవతెలంగాణ-నార్సింగి



వ్యక్తిగత విభేదాలతో బీఆర్ఎస్ పార్టీ నాయకులను దూషిస్తే సహించేది లేదని, నాయకులను గూండాలు అనడం ఎంత వరకు సమంజసం అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు ప్రశ్నించారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బాబుతో పాటు పార్టీ సీనియర్ నాయకుడు శ్రీపతి రావు, జీవన్ మాట్లాడుతూ... బుధవారం జప్తి శివనూర్ మాజీ ఉప సర్పంచ్ రుక్కుద్దీన్ బీఆర్ఎస్ అధికారంలో ఉండగా ఉప సర్పంచ్, మండల మైనారిటీ అధ్యక్ష పదవులను, ఆయన తమ్ముడు గ్రామ సర్పంచ్ పదవిని అనుభవించారని, అనంతరం స్వలాభం కోసం పార్టీ మారి కాంగ్రెస్‌లో చేరారని పేర్కొన్నారు. రుక్కుద్దిన్ గతంలో ఇసుక వ్యాపారం, రాళ్ళ వ్యాపారం చేసిన వారేనని, మట్టి వ్యాపారితో తనకు ఉన్న వ్యక్తిగత విభేదాలతో మొత్తం బీఆర్ఎస్ పార్టీ నాయకులనే గూండాలు అనడం ఆయన విజ్ఞతకు నిదర్శనమన్నారు. కానీ ఇలా అసంబద్ధంగా మొత్తం నాయకులను గూండాలు అనడం మానుకోవాలని, లేనిచో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు పదవులను అనుభవించి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తన స్వార్థం కోసం ఆ పార్టీలోకి మారిన రుక్కుద్దిన్ ఇలాంటి పదాలు వాడడం, మాటలు చెప్పడం విడ్డూరంగా ఉందని మండి పడ్డారు. ఆయన చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని, బేషరతుగా క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మాట్లాడేటప్పుడు నోటిని అదుపులో ఉంచుకోవాలని, స్వార్థ ప్రయోజనాల కోసం, స్వంత విభేదాలతో బీఆర్ఎస్ నాయకుల పై విమర్శలు చేస్తే సహించబోమని, ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, సీనియర్ నాయకుడు శ్రీపతి రావు, మాజీ వార్డు సభ్యులు జోగు జీవన్ కుమార్, గణేష్, మైనారిటీ నాయకులు ముజీబ్, షఫీ, పార్టీ నాయకులు రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణంలో పండగను చేసుకోవాలి

- మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్‌గౌడ్

నవతెలంగాణ-మనోహరాబాద్



శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా మొహర్రం పండుగను చేసుకోవాలని మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్‌గౌడ్ సూచించారు. గురువారం మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో పండగను పురస్కరించుకుని పీస్ కమిటీ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... హిందు, ముస్లీంలు కలిసి మెలసి ఎలాంటి అల్లర్లు జరగకుండా ప్రశాంతంగా పండగను చేసుకోవాలని సూచించారు. మొహర్రం పండగను హిందు, ముస్లీం తేడా లేకుండా చేసుకుంటారని ప్రతి ఒక్కరు స్నేహబావంతో పండగను చేసుకొని మండలాన్ని ఆదర్శంగా చూపాలన్నారు. శాంతియుతంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లీం నాయకులు జావీద్‌పాషా, ఇర్ఫాన్, రాజుయాదవ్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



పెద్ద శంకరంపేట్ మండల పరిధిలోని బద్దారం ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన నలుగురు ఉపాధ్యాయులకు గురువారం తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన చంద్ర ప్రకాష్, ఉపాధ్యాయులు ఆనంద్, నవనీత, శ్వేతలను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విట్టల్ , రాములు, ఉపాధ్యాయులు ప్రసన్న, గోపి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

నవతెలంగాణ-తూప్రాన్



రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి డాక్టర్లన ఆదేశించారు. తూప్రాన్ పట్టణ పరిధిలో గల ప్రభుత్వ ఆసుపత్రిని ఆర్డీవో జయచంద్రా రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నటు వంటి వ్యక్తిలతో మాట్లాడారు. ఆస్పత్రిలో అందుతున్న రోగులకు అందుతున్న వైద్యం గురించి, వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం వైద్య సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని వైద్య సిబ్బందికి ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వర్షాకాలంలో సాధారణంగా వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సదుపాయాలను కల్పించాలని, నాణ్యమైన వైద్యం అందించాలని విధుల్లో ఉన్న డాక్టర్లకు తూప్రాన్ ఆర్డీవో పలు సూచనలు చేశారు.

రెస్టారెంట్లు, హెూటల్స్‌లో తనిఖీలు

నవతెలంగాణ-మెదక్ టౌన్



పట్టణంలోని రెస్టారెంట్లు, హెూటల్స్‌లలో తనిఖీలు చేపట్టారు. పాడైపోయిన, ఫ్రిడ్జ్‌లలో నిల్వ ఉంచిన కుళ్ళిపోయిన మాంసం, కూరగాయలను గుర్తించారు. అందులో భాగంగా రాయల్ మండి రెస్టారెంట్ ?రూ.10,000 అరేబియన్ మండి రెస్టారెంట్ రూ.5000లు అల్ఫహీద్ రెస్టారెంట్‌కు రూ.3000 లు టీ20 ఫాస్ట్ ఫుడ్ సెంటర్, టీ స్టాల్ రూ.2000లు, బాలాజీ మిఠాయి భండార్‌కు వెయ్యి రూపాయల జరిమానా విధించారు. దాదాపు 70 కిలోల మాంసాన్ని స్వాధీనం చేసుకొని డంపింగ్ యార్డ్‌కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ హెూటల్, రెస్టారెంట్ నిర్వాహకులను హెచ్చరించడం జరిగింది. ప్రజా ఆరోగ్యానికి హాని కలిగిస్తే జరిమానాలతో పాటు షాపులను సీజ్ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, జవాన్లు శీను, శేఖర్, శ్యామ్, కిరణ్, కృష్ణ, సంజీవ్, మున్సిపల్ సిబ్బంది లక్ష్మణ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం

నవతెలంగాణ-మెదక్ టౌన్



మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవంను, అర్థశాస్త్ర విభాగము ఆధ్వర్యంలో నిర్వహించడమైనదని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే హుస్సేన్ తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన అర్థశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఆకుల సుధాకర్ మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలలో భారత దేశము అత్యధిక జనాభాతో మొదటి స్థానంలో ఉండడమే కాకుండా అత్యధిక శ్రామిక జనాభాను కలిగి ఉన్నదని, ఇది భారతదేశ భవిష్యత్తుకు, పురోగమనానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, యువత దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ ప్రపంచంలోనే అతిపెద్ద వైశాల్యం కలిగిన దేశాలు అనేక వనరులు కలిగి ఉన్నప్పటికీ సరియైన శ్రామిక జనాభా లేకపోవడం వలన అభివృద్ధికి దూరంగా ఉంటున్నాయని తెలియజేశారు. యువజనులైన విద్యార్థులందరూ నైపుణ్యాలను సాధించి భారత దేశ అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ తిరుమలరెడ్డి, గణపతి, డాక్టర్ శరత్ రెడ్డి, డాక్టర్ దినకర్, డాక్టర్ వామనమూర్తి, శేఖర్, మురళి, పి.వెంకటేశ్వర్లు, సురేందర్‌రావు, సమీరా నాస్మిన్, శ్రీనివాస్, కె.వెంకటేశ్వర్లు, డాక్టర్ రాజా గౌడ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

వికలాంగులను ప్రభుత్వం ఆదుకోవాలి

- కల్వకుంట గ్రామ వికలాంగులు

నవతెలంగాణ-నిజాంపేట్



మండల కేంద్రంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం కల్వకుంట గ్రామానికి చెందిన వికలాంగులు ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టుకతో వికలాంగుల అయ్యామని మాకు ప్రభుత్వం నుంచి జీవన ఉపాధి కొరకై అంత్యోదయ కార్డులను అందించాలని మా కుటుంబాలకు కొద్దిపాటి నీడగా డబుల్ బెడ్ రూమ్లలో అవకాశం కల్పించాలని వారు కోరినారు. అనంతరం తహసీల్దారు మాట్లాడుతూ... దరఖాస్తు సమాచారాన్నిపై అధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మైసయ్య, కార్యదర్శి బోనాలరాజు, సభ్యులు సత్య నారాయణ గౌడ్, వల్లపాటి పోశెట్టి పాల్గొన్నారు.

6వ రోజు కొనసాగిన అంగన్వాడీల రిలే దీక్షలు

నవతెలంగాణ-మెదక్ టౌన్



మెరుగైన రిటర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని అంగన్వాడీల రిలే దీక్ష 6 రోజుల నుంచి కొనసాగుతున్నాయి. గురువారం మెదక్ జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం దగ్గర పూలదండ వేసి దీక్షలను కొనసాగించారు. ప్రభుత్వ ముందుకు వచ్చేదాకా కొనసాగుతాయన్నారు. 6వ రోజు దీక్షలో సీత మహాలక్ష్మి, లక్ష్మి బాయి, నాగమ్మ, పద్మమ్మ, దొడ్ల పద్మమ్మ, నర్సింగమ్మ, మౌలానా బీ, సాకలి బాలమ్మ, పాతిమా, లక్ష్మమ్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్‌కి ఘన సన్మానం

- - టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి

నవతెలంగాణ-నార్సింగి



తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా తూర్పు నిర్మల జగ్గారెడ్డిని నియమిస్తూ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తర్వులు చేయగా గురువారం నిర్మల జగ్గారెడ్డి పదవి భాద్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఈరప్ప యాదగిరి యాదవ్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిని హైదరాబాద్‌లోని కార్పొరేషన్ రాష్ట్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదగిరి యాదవ్ రాష్ట్రంలో ముఖ్యంగా మెదక్ జిల్లాలో పరిశ్రమలను ఏర్పాటు చేయాలని చైర్మన్ ను కోరానన్నారు. జిల్లాలో యువతకు తగిన ఉద్యోగావకాశాలు లేక, నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని, ప్రత్యేక రాష్ట్ర సాధన అనంతరం కూడా యువకుల జీవితాలు బాగుపడలేదని, బడుగు బలహీనవర్గాలకు, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కలిపించి యువతకు మంచి భవిష్యత్తును అందివ్వాలని విజ్ఞప్తి చేసానన్నారు. దానికి కార్పొరేషన్ చైర్మన్ సానుకూలంగా స్పందించారని, జిల్లాలో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

రైతులు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

- మేనేజర్ శ్రీనివాస్




నవతెలంగాణ-జగదేవ్‌పూర్

మెదక్ డీసీసీ బ్యాంక్ ప్రధాన కార్యాలయం సహాయక మేనేజర్ శ్రీనివాస్ గురువారం డీసీసీ బ్యాంక్ జగదేవ్‌పూర్ శాఖను సందర్శించి పలు రికార్డ్‌లను తనిఖీ చేస్తూ రైతులు అందరు కూడా బ్యాంక్ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి అన్నారు. ఎల్‌టీపీ క్లాస్ టెస్ట్ వెరిఫికేషన్ కోసం రూ. కోటి గొర్రెలకు, పశువుల డైరీ ఋణాలు రైతుల యొక్క క్షేత్రాన్ని పరిశీలించారు. మునిగడప, దౌలాపూర్, జగదేవ్‌పూర్, బస్వాపూర్ గ్రామాల్లో పర్యవేక్షించారు. బ్యాంక్ వ్యాపారం, రుణాలు, డిపాజిట్లు, ఎన్‌పీఏ, స్వయం సహాయక గ్రూపులు, స్వయంకృషి రుణాల రికవరీ, ఎస్‌ఎఫ్‌ఎస్ రుణాలు, పంట రుణాలు, మొత్తం రికవరీ గురించి చర్చించారు. ఋణాలు తీసుకున్న వారు ప్రతి నెల తప్పకుండా ఋణాలను చెల్లించి బ్యాంక్‌కు సహకారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ నాగభూషణం, పీఏసీఎస్ సీఈఓ రాములు, ఆపరేటర్ సత్యనారాయణ, బ్యాంక్ సిబ్బంది నాగరాజు (ఫీల్డ్ ఆఫీసర్), షేక్ సమద్ (అసిస్టెంట్ మేనేజర్), క్యాషియర్ యూసుఫ్, శివాని మరియు అనిల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు పంట వివరాలు నమోదు చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి వి రామకృష్ణ



నవతెలంగాణ-మద్దూరు

వానాకాలం 2024 సంబంధించి మద్దూరు మండలంలోని రైతులు తమ పంట పొలాల్లో ఏ పంటలు వేశారో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వి. రామకృష్ణ కోరారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండలంలోని కూటిగల్, గ్రామంలో పంటల నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రైతులందరూ తప్పనిసరిగా సర్వేనెంబర్ వారీగా అన్ని రకముల పంటలు పత్తి, వరి, మొక్కజొన్న, కంది, పెసర, ఇతర పంటలన్నీ తప్పనిసరిగా ఆన్లైన్లో పంటలను నమోదు చేసుకోవాలన్నారు. ఈ పంట నమోదు ద్వారా రాబోయే కాలంలో మార్కెటింగ్ గాని పంటల కొనుగోలులో ఉపయోగపడుతుందన్నారు. తప్పనిసరిగా రైతులందరూ మీ ఏఈఓల దగ్గర పంట నమోదు చేసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో ఏఈఓ అనూష, రైతులు, పాల్గొన్నారు .

పేట కాంగ్రెస్ నాయకులను పట్టించుకోని అధిష్టానం

- జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పట్టించుకోని ఇన్చార్జి మంత్రులు
- అధికారంలోకి వచ్చి 8 నెలలైనా నియోజకవర్గ కార్యకర్తల సమీక్ష సమావేశాలు జరగలే
- నామినేటెడ్ పోస్టుల ఊసే లేదు

నవతెలంగాణ-సిద్దిపేట

ఏ రాజకీయ పార్టీ అయినా అధికారంలో ఉండాలని పనిచేస్తుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత తన పార్టీని రాష్ట్రవ్యాప్తంగా పటిష్టం చేస్తూ, ఏ నియోజకవర్గంలో అయితే పార్టీ వెనుకబడి ఉంటుందో అక్కడ పార్టీని అభివృద్ధి చెందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. కానీ దానికి భిన్నంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాత్రం సిద్దిపేట నియోజకవర్గాన్ని, సిద్దిపేట జిల్లాను పట్టించుకున్న ఆనవాళ్లు కనబడడం లేదు. సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీకి పురిటి గడ్డగా పేరుంది. కానీ ఇక్కడ కాంగ్రెస్ పార్టీ తన పార్టీ పటిష్టత కోసం ఎలాంటి కృషి చేయడం లేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత జిల్లాలోని హుస్నాబాద్ నుంచి గెలిచిన పొన్నం ప్రభాకర్‌ను జిల్లా ఇన్చార్జి మంత్రిగా కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. అదేవిధంగా మంత్రి కొండా సురేఖను ఉమ్మడి జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా నియమించింది. వీరిద్దరు కూడా సిద్దిపేట జిల్లాలో ప్రత్యేకంగా కార్యకర్తలతో, ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశాలు నిర్వహించినట్టు దాఖలాలు లేవు. గత పదేండ్లుగా అధికారంలో కాంగ్రెస్ పార్టీ లేకున్నా, ప్రస్తుత సిద్దిపేట జిల్లాలో గత 30 నుంచి 20 ఏండ్ల మధ్య కాలంలో దుబ్బాక, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు లేకున్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, అధికారంలో రావడం కోసం కష్టపడిన నాయకులు ఎందరో ఉన్నారు. పార్టీలు మారకుండా తాను నమ్ముకున్న హస్తం గుర్తును నమ్ముకొని పార్టీకి సేవ చేస్తున్నారు. కానీ తీరా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాత్రం ఎవరి మాటలు వింటుందో కానీ సిద్దిపేట నియోజకవర్గంలో, జిల్లాలో ఇప్పటివరకు నామినేటెడ్ పోస్టులలో అవకాశం కల్పించకపోవడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ పార్టీ అధికారంలో ఉందన్న ఆలోచనలో లేకుండా, తమ రాజకీయ జీవితం ఇంతే అనుకుంటూ కాలం గడుపుతున్నట్టు స్వయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులే చెబుతున్నారు.

సమీక్ష సమావేశాలే లేవు....

బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉన్న సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడం కోసం జిల్లా ఇన్చార్జి మంత్రులు ఎలాంటి చర్యలు తీసుకున్నట్టు కనబడడం లేదని కాంగ్రెస్ కార్యకర్తలే చెబుతున్నారు. ఎంపీ ఎన్నికల ముందు కూడా జిల్లాలోని వివిధ నియోజకవర్గాలలో ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశాలు నిర్వహించలేదు. అంతేకాకుండా గజ్వేల్, సిద్దిపేట నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య విభేదాలు రాష్ట్ర స్థాయి వరకు తెలిసినప్పటికీ, నాయకుల మధ్య ఐక్యమత్యం కోసం అధిష్టానం కృషి చేస్తున్నట్టు కనబడలేదు. నాయకుల మధ్య తమ వర్గానికి నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయి నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని మంత్రుల చుట్టూ, సచివాలయం చుట్టూ తిరుగుతున్న, నాయకులను కూర్చుండబెట్టి వారి మధ్య ఐక్యమత్యానికి కాంగ్రెస్ అధిష్టానం కృషి చేస్తున్న దాఖలాలు లేవు. దీంతో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చినప్పటికీ సిద్దిపేట జిల్లాలో మాత్రం కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి ఆదరణ కాపాడుకోవడం కోసం నాయకత్వం కృషి చేస్తున్నట్టు కనబడటం లేదు. ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని జిల్లాలో మూడో స్థానంలో ఉంచడంతోనే కాంగ్రెస్ పార్టీ ఆదరణ ఏవిధంగా ఉందో తెలిసిపోతుంది.

ఎవరో చెబుతున్నారని నామినేటెడ్ పోస్టులు ఆపుతున్నారు.. నాయకుల ఆరోపణ...



రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టులు, జిల్లా, నియోజకవర్గ స్థాయిలలో నామినేటెడ్ పోస్టులు అనేక ఉన్నాయి. కానీ సిద్దిపేట జిల్లాలో మాత్రం ఏ నాయకునికి ఇప్పటివరకు నామినేటెడ్ పోస్టు ఒకటి కూడా రాలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలలో వీవర్స్ సెల్ రాష్ట్ర చైర్మన్‌గా సిద్దిపేట పట్టణానికి చెందిన గూడూరు శ్రీనివాస్ బాధ్యతలు నిర్వహించారు. అంతేకాకుండా చాలామంది నాయకులు పార్టీలో అధికార ప్రతినిధులుగా, టీపీసీసీ సభ్యులుగా, ఇతర బాధ్యతలు నిర్వర్తించారు. కష్ట కలంలో పనిచేసిన నాయకులను కూడా ప్రస్తుతం రాష్ట్ర నాయకత్వం పట్టించుకోవడం లేదు. ఇతర జిల్లాల వారికి నామినేటెడ్ పోస్టులు వస్తున్నప్పటికీ, ఎవరో చెబుతున్నట్టుగా సిద్దిపేట జిల్లాలో మాత్రమే ముఖ్యంగా సిద్దిపేట నియోజకవర్గంలో మాత్రం ఏ ఒక్క నాయకునికి రాష్ట్రస్థాయి, జిల్లా, నియోజకవర్గ స్థాయి నామినేటెడ్ పోస్టులను ఇవ్వలేదని ఏకాంత పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదట ఇచ్చిన 35 కార్పొరేషన్ పదవులలో ఏ ఒక్కటి కూడా సిద్దిపేట జిల్లాకు దక్కకపోవడంతో జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు నిరాశలో మునిగిపోయారు. రెండోదపాలనైనా కులం ప్రతిపాదికన ఏర్పడిన కార్పొరేషన్, ఇతర కమిటీలలో సిద్దిపేట వారికి చోటు తప్పుతుందనే ఆశతో నాయకులు ఉన్నట్టు కనపడుతుంది. ఎవరికి ఏ నామినేటెడ్ పోస్టు లభిస్తుందో వేచి చూడాల్సిందే.

లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

నవతెలంగాణ-గజ్వేల్




గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహారం అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ గుప్తా కు లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్,లయన్ పరమేశ్వర చారి కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ చిరు సన్మానం చేసినారు.వారు మాట్లాడుతూ.. యువ నాయకుడు ఎన్ సీ సంతోష్ జన్మదినం సందర్భంగా వారికి చిరు సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.యువతకి ఆదర్శంగా ఎన్ సీ సంతోష్ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు.అలాగే లయన్ నేతి శ్రీనివాస్ జపాన్ వెళ్తున్న సందర్భంగా వారికి చిరు సన్మానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచితంగా వైద్య సేవలు

నవతెలంగాణ-సిద్దిపేట



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆర్. రవిచంద్రన్, చిత్రల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలో మహిళలకు ఉచితంగా వైద్య సేవలు నిర్వహించినట్టు రీజన్ చైర్మన్ మంకాల శ్రీనివాస్, జోన్ చైర్మన్ చింత రాజేందర్ ప్రసాద్‌లు తెలిపారు. గురువారం ఉదయం వాసవి క్లబ్, వాసవి క్లబ్ స్టార్ యూత్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వైశ్య భవన్ గోశాలలో గో సేవ, పల్స్ న్యూరో హాస్పిటల్‌లో న్యూరో ఫిజీషియన్ డాక్టర్ తాటికొండ అనిల్ కుమార్ మహిళలకు ఉచిత గా వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరాశ్రయుల ఆశ్రమంలో అన్న ప్రసాద వితరణ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ తొడుపునూరి కృష్ణవేణి, వాసవి క్లబ్ అధ్యక్షులు చకిలం రవి, స్టార్ యూత్ క్లబ్ అధ్యక్షులు అర్వపల్లి హరికిరణ్, సెక్రటరీ బుక్క శివ సంతోష్, ట్రెజరర్ ఇల్లెందుల నాగేందర్, తోట మణి పవన్, దుర్గయ్య, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేద మైనార్టీలకు ఉపాధి కల్పించాలి

- బీఆర్ ఎస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు విరాసత్ అలీ

నవతెలంగాణ-గజ్వేల్



పేద ముస్లింలకు, మైనార్టీలకు కార్పోరేషన్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు విరాసత్ అలీ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా సిద్దిపేట జిల్లాలో పేద ముస్లింలు, మైనార్టీలకు మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కల్పించి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వంలో మైనార్టీలకు అన్ని రంగాలలో పెద్దపీట వేశారన్నారు. ప్రతి రంజాన్ పండుగ కు బట్టల పంపిణీ, బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్టు గుర్తు చేశారు. షాది ముబారక్, తులం బంగారం కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి కార్యక్రమాలు తీసుకోవాలని కోరారు. వృద్ధులు, వితంతులు, వికలాంగులు పెన్షన్ పెంపు కోసం ఎదురుచూస్తున్నారని ఆయన చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

నవతెలంగాణ-జగదేవ్‌పూర్



జగదేవపూర్ మండలం పరిధిలోని తిగుల్ గ్రామంలోని హనుమాన్ ఆలయ నిర్మాణానికి తిగుల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పల ప్రవీణ్ కుమార్ గుప్తా రూ. 50వేలు వేల విరాళం గురువారం సిద్దిపేట డీసీసీ అధ్యక్షుడు గజ్వేల్ మాజీ శాసనసభ్యుడు తూముకుంట నర్సారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, బట్టు మహేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ మండల విభాగం అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, చౌదరి కరుణాకర్, ఎండి కుద్దుస్, పన్నీరు లోకేష్, మనోజ్, మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎడ్ల జనార్ధన్ రెడ్డి, బాలకృష్ణ, హనుమాన్ యూత్ అధ్యక్షులు కొట్టాల మహేష్, నరేందర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

నవతెలంగాణ-మిరుదొడ్డి



విద్యుత్ ప్రమాదంతో మహిళ మృతి చెందిన ఘటన మిరుదొడ్డి మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు గ్రామస్తులు పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.మిరుదొడ్డి మండలం పెద్ద చెప్యాల గ్రామానికి చెందిన మరిపల్లి రేణుక(42) ఇంట్లో మోటర్ ద్వారా నీటిని పట్టే క్రమంలో విద్యుత్ శాఖ గురి అయింది. వెంటనే స్థానికులు అప్రమత్తమైనప్పటికీ, రేణుక అక్కడికక్కడే ప్రాణం వదిలింది. రేణుక మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ మాజీ తాజా సర్పంచ్ లక్ష్మీ యాదగిరి తోపాటు గ్రామస్తులు కోరారు.

ఆక్సిజన్ పెరగాలంటే మొక్కలను పెంచాలి

- మున్సిపల్ చైర్మన్ ఆకుల రంజిత వెంకన్న

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



గాలిలో ఆక్సిజన్ శాతం పెరగాలంటే మొక్కలను తప్పనిసరిగా పెంచాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని 12వ,14వ, 20 వ వార్డులో ఇంటింటికి పూలు, పండ్ల మొక్కల పంపిణీ చేశారు. చెట్లు లేకపోతే మనిషి మనుగడకు కష్టమవుతుందని, మీ ఇంటికి వచ్చి ఇచ్చిన ప్రతి మొక్కను కాపాడాలని తెలిపారు.మీ ఇంటి ముందు పెరుగుతున్న మొక్కలను కూడా సంరక్షించాలని సూచించారు.ఈరోజు నాటిన మొక్క భవిష్యత్ తరాల వారికి ఎంత ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, వార్డు కౌన్సిలర్‌లు గుళ్ళ రాజు, సరోజన, సుప్రజ, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, వనమహోత్సవ సూపర్వైజర్ శంకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవికుమార్, వార్డ్ ఆఫీసర్స్ వంశీ, పద్మ మమత, సాంబ రాజు, జవాన్ ప్రభాకర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిరత్న పురస్కార గ్రహీతకు ఘన సన్మానం

- సన్మానించిన ఆర్యవైశ్య భక్త బృందం

నవతెలంగాణ- జగదేవ్‌పూర్



జగదేవ్‌పూర్ ఆర్యవైశ్య భక్త బృందం ఆధ్వర్యంలో గురువారం నాడు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య భక్త బృందం వారు మాట్లాడుతూ... రామ నామమే ప్రాణమని నమ్మిన రామకోటి రామరాజు కృషి, పట్టుదల వల్ల మా గ్రామానికి మొదటిసారిగా భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలు వచ్చాయి. అదేవిధంగా ఒడ్లు ఓలిచి గోటి తలంబ్రాలు భద్రాచల సీతారాముల కళ్యాణానికి పంపించే అదృష్టం కలగడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. ఇలాంటి భక్తి మార్గాన్ని లక్షల మంది భక్తులకు చూపించే అదృష్టం రామకోటి రామరాజుకే దక్కిందన్నారు. గత 25 ఏండ్ల నుంచి చేస్తున్న ఆధ్యాత్మిక సేవ అమోఘమన్నారు. భక్తిరత్న జాతీయ పురస్కారం రావడం హర్షించదగ్గ విషయమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో చిగుళ్లపల్లి వెంకటేశం, మడిపడిగే రామకృష్ణ, పెద్ది శంకర్, కొండల్, చంద్రశేఖర్, హరినాథ్, సత్యపాల్, వీరయ్య భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు




నవతెలంగాణ-చేర్యాల

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు గురువారం చేర్యాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అంతకుముందు దుర్గామాత ఆలయంలో ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. ఇటీవల గుండెపోటు తో మృతి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మేడిశెట్టి బాలరాజు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి, వైస్ చైర్మన్ నిమ్మరాజు రెడ్డి, నిమ్మ రాజీవ్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు మల్లేశం, పుర్మ వెంకట్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పెడుతల ఎల్లారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు శివగారి అంజయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఆలయం వద్ద జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కార్యకర్తలకు కేక్ తినిపించారు. ఈ సందర్భంగా మండల నాయకులు పల్లాను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ నాగమల్ల సత్యనారాయణ, బొడుగం వంశీధర్ రెడ్డి, మెరుగు కృష్ణ, మాజీ సర్పంచ్ కరుణాకర్, బొంగు నాగిరెడ్డి, కొమురెల్లి, మండల బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలో గ్రోత్ మేళా




నవతెలంగాణ-తొగుట: పిల్లలకు నాణ్యమైన ఆహారం తగు జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడీ టీచర్లు రేణుకా, విజయ, రజిత లు తల్లిదండ్రులకు సూచిస్తూ గురువారం మండలంలోని గణపూర్ గ్రామంలో అంగ న్వాడీ కేంద్రంలో గ్రోత్ మేళా నిర్వహించారు. పిల్లల ఎత్తు, బరువు పరిశీలించి తల్లిదండ్రులకు సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 0 నుంచి 5 ఏండ్ల పిల్లలం దరిని అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. వారికి అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారం అందుతుందన్నారు. పిల్లలు వయస్సుకు తగ్గ ఎత్తు, బరువు గుర్తించి తల్లులకి వివరించి చెప్పినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి రమేష్, ఆశా కార్యకర్తలు నవీన, స్వరూప, సీఎలు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట: 42 వార్డులోని మోయిన్ పుర 4 అంగన్వాడి పరిధిలోని ఇతర సెంటర్ల పరిధిలో ఉన్న పిల్లలందరికి గ్రోత్ మేళా నిర్వహించామని, అందులో భాగంగా 0 నుంచి 5 ఏండ్ల పిల్లలందరి వయసు తోపాటు ఎత్తు, బరువు చూశామని వార్డు కౌన్సిలర్ కాటం శోభ రఘురామ్ తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ.. బరువు, ఎత్తు పిల్లల తల్లిదండ్రులు ప్రతి నెల చూసుకోవాలని, బరువు వారి యొక్క పోషణ స్థితిని గుర్తించామన్నారు. ప్రతినెల అంగన్వాడి సెంటర్లలో 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు పిల్లలకు ఎత్తు, బరువులు నమోదు చేయబడతాయన్నారు. అంతేకాకుండా ఏ పిల్ల లై ఎత్తులో, బరువులో బలహీనంగా ఉంటే ప్రత్యేకంగా సూచనలు, సలహాలు ఇస్తారన్నారు. 3 నుంచి 7 ఏండ్లలోపు పిల్లలకు అతి త్రవలోప పోషణ ఉన్నట్లయితే వారికి బాలమృతం ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ పుష్ప, కళ్యాణి, ఏఎన్ఎం లక్ష్మీ, ఆశ అనురాధ, 42 వార్డులోని తల్లులు, పిల్లలు, గర్భిణీలు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- బండారు రామ్మోహన్ రావు




నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ రైల్వే స్టేషన్లో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని రైల్వే శాఖ అధికారుల దృష్టికి తీసుకుపోతున్నట్టు తెలుగు రాష్ట్రాల లోక్సత్తా సమన్వయకర్త బండా రామ్మోహన్ రావు అన్నారు. గురువారం గజ్వేల్ రైల్వే స్టేషన్ లో పలు విషయాలను అక్కడున్న రైల్వే సిబ్బందిని, సమీపంలో పనిచేస్తున్న కూలీలతో మాట్లాడారు. రైల్వే స్టేషన్ చుట్టూ ముళ్లకంచగా మారిందని వీటిని వెంటనే తొలగించాలని కోరారు. దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు దీనిపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. గజ్వేల్ పట్టణం నుంచి రైల్వే స్టేషన్‌కి వెళ్లే రోడ్డు నిండా ముండ్ల చెట్లు నిండిపోయి ఉన్నాయని కారులు, ద్విచక్ర వాహనాలు వెళ్లినప్పుడు ప్రయాణికులకు ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ఇద్దరు రైల్వే స్టేషన్ మాస్టర్ లతో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలన్నారు. గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి తో మాట్లాడినట్టు చెప్పారు. మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాల న్నారు. అప్రోచ్ రోడ్డు పూర్తిగా ముళ్లపదలతో నిండిపోయిందని మున్సిపల్ సిబ్బందితో లేదా డోజర్ ఇతర వాహనాలతో శుభ్రం చేయించాలని మున్సిపల్ శాఖ అధికారులకు కోరారు. నిలిచి ఉన్న రైల్వే బోగీలో సైతం నిఘా పెట్టాలని పోలీస్ అధికారులకు, రైల్వే మాస్టర్‌లకు ఆయన కోరారు.

హామీలను వెంటనే అమలు చేయాలి

- కొట్టాల యాదగిరి ముదిరాజ్



నవతెలంగాణ -గజ్వేల్

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అభయహస్తం పేరిట సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో తాహసీల్దార్ కార్యాలయ ముట్టడి పోస్టర్‌ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 15వ తేదీ నుంచి తహసీల్దార్ కార్యాలయాలలో వినతి పత్రాల సమర్పణ చేపడుతున్నట్టు తెలిపారు. ముదిరాజులను ఆర్థికంగా ఆదుకునే క్రమంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా రూ.వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ముదిరాజులను బీసీడీ నుంచి బీసీఏ కు మార్చుతూ రిజర్వేషన్ అమలు చేయాలని, జీవో 6 ప్రకారం చెరువులు, కుంటల్లో చేపలు పట్టేందుకు సంపూర్ణ ఆస్తులు కల్పించాలన్నారు. తెలంగాణ మత్స కారుల బోర్డు ఏర్పాటుచేసి, పాలకమండలిని ఏర్పాటు చేయాలని కోరారు.50 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్ వర్తింపజేయాలని, చేప పిల్లల పంపిణీ 100శాతం చేపట్టాలని, లేని పక్షంలో ప్రభుత్వం చేప పిల్లలపై ఖర్చు పెట్టే నిధులను సొసైటీలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి , తలారి బిక్షపతి ముదిరాజ్, గజ్వేల్, కొండపాక, మనోహరాబాద్, మండల అధ్యక్షులు, కొంటేమైన నర్సింలు, జీర రాజు, దాసరి నరేష్ , జిన్న రాజు ,జేఏసీ అధ్యక్షులు రొట్టెల శ్రీనివాస్ ముదిరాజ్,ములుగు మండల ప్రధాన కార్యదర్శి, పరుపుల భగవాన్ ముదిరాజ్, పోయిన సత్యం, గుడారి గణేష్, కొండపాక మండలం యూత్ అధ్యక్షుడు, సున్నం భాస్కర్ ముదిరాజ్, యామ ఉపేందర్ ముదిరాజ్, చింతల శేఖర్ ముదిరాజ్, బొగ్గుల చందు ముదిరాజ్, యమకొండయ్య ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఐ, సీఐలను విధుల్లోంచి తొలగించాలి

- బీఎస్ బాపూరావు



నవతెలంగాణ-దుబ్బాక

సిద్దిపేట టూ టౌన్ ఏఎస్ఐ ఉమారెడ్డి, సీఐ ఉపేందర్ లను విధుల్లోంచి తొలగించి, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని దుబ్బాక బార్ అసోసియేషన్ అధ్యక్షులు బీఎస్ బాపూరావు డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పును అమలు చేయకుండా ఏఎస్ఐ, సీఐ చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని అడ్వకేట్ మారబోయిన రవికుమార్ పై అహంభావపూరితంగా దాడిచేసి పాశవిక చర్యలకు పాల్పడ్డారని మండిపడ్డారు.రాష్ట్ర బార్ కౌన్సిల్ ఇచ్చిన 2 రోజుల విధుల బహిష్కరణ పిలుపులో భాగంగా గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ ఆవరణలో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు.న్యాయవాది రవికుమార్ పై అక్రమ కేసులు బనాయించడం అన్యాయమన్నారు.అడ్వకేట్ లకే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు.హైకోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ నిరసనలో బార్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సంజీవరెడ్డి, న్యాయవాదులు ప్రతాప్ రెడ్డి, సీహెచ్ నాగరాజు, అశోక్, భాస్కర్ రెడ్డి, బిక్షపతి, శ్రీనివాస్, సంతోష్ కుమార్, రామకృష్ణ ప్రభు, మహేష్, సంతోష్ కుమార్, యుగంధర్, చంద్రయ్య పలువురున్నారు.

ఏకపక్ష నిర్ణయం సమంజసం కాదు

- తిగుల్ గ్రామ ముఖ్య కార్యకర్తల



నవతెలంగాణ- జగదేవ్‌పూర్: జగదేవపూర్ మండలం, తిగుల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటినీ ఏకపక్షంగా ప్రకటించడం సమంజసం కాదని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని గ్రామ ముఖ్య కార్యకర్తల అన్నారు. ఎన్నడూ పార్టీ కోసం పని చేయని వారిని, ఎక్కడ అధికారం ఉంటే అక్కడ వాలిపోయే నాయకులను, తమ తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం అధికార పార్టీలోకి వచ్చే జంప్ జిలానీలకు పార్టీ పదవులు కట్టబెడుతున్న డీసీసీ అధ్యక్షుడి చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తు గ్రామ ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో ఏళ్లుగా పాటుపడుతున్న సీనియర్ నాయకులు మాట్లాడుతూ గ్రామ శాఖ అధ్యక్షుడినీ, కమిటీని ఎన్నుకోవాలంటే ముందుగా గ్రామంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి, కార్యకర్తల ఆమోదంతో కమిటీ వేయడం ఆనవాయితీ, అతి త్వరలో గ్రామ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, యువకుల సమక్షంలో అందరి ఆమోదంతో అధ్యక్షుడిని ఎన్నుకొని కమిటీనీ వేసుకుంటాం అని తెలియజేశారు. పెద్ద నాయకులమని చెప్పుకునే వారు కష్టకాలంలో పార్టీ కోసం పని చేసిన కార్యకర్తల మనోభావాలు దెబ్బతినే చర్యలు చేపడితే ఊరుకునేది లేదన్నారు. సీనియర్ నాయకులు ఉద్దేమరి బలరాం, బట్టు కన్నారెడ్డి, పూసల రవి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి బునారి రాజు, నాగెల్లి బుచ్చిరెడ్డి, రాజిరెడ్డి, ముత్యాలు, రామచంద్రం, మల్లారెడ్డి, రాములు, వెంకటేష్ , భానుచారీ పాల్గొన్నారు.

హరిప్రసాద్ సేవలు మరువలేనివి

- పి. రవీందర్



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండలంలోని లద్నూర్, ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా హరి ప్రసాద్ చేసిన సేవలు మరువలేనివని. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. రవీందర్ అన్నారు. గురువారం హరిప్రసాద్ వీడ్కోలు సమావేశాన్ని పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, బదిలీపై వెళ్లిన హరిప్రసాద్‌ను శాలువా, మెమొంటో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ మాట్లాడుతూ.. లద్నూరు పాఠశాల అభివృద్ధికి హరి ప్రసాద్, ఎంతో కృషి చేశారని, గత 9 ఏండ్లుగా పాఠశాలలో విద్యార్థులకు చక్కటి విద్యాబుద్ధులు నేర్పించాంన్నారు. హరి ప్రసాద్ మాట్లాడుతూ..నేను పాఠశాలకు వచ్చినప్పుడు పాఠశాలలో విద్యార్థులు లేకపోవడంతో తనను డిప్టేషన్ పై ఏ స్కూల్ నుంచి వచ్చానో అదే స్కూలుకు పంపించారన్నారు. అప్పుడే నిర్ణయించుకున్నా పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు గ్రామస్తుల సహకారంతో ప్రజాప్రతినిధుల సహకారంతో పాఠశాలలో 150 మందికి పైగా విద్యార్థులు వచ్చే విధంగా కృషి చేశానన్నారు. తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తుల, మాజీ ఎస్ఎంసి చైర్మన్‌ల సహకారం మరువలేనిదన్నారు. తొమ్మిది ఏండ్లు ఇక్కడ పనిచేసే అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గొరిగే శారద, రేబర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వరదరాజు, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ అన్నోజ్ భాస్కర్, ఉపాధ్యాయులు కె. ప్రతాప్, కె ఉపేందర్, సిహెచ్ విష్ణుమూర్తి, సీఆర్‌పీ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 12 జులై 2024 | www.navatelangana.com

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలిన



- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాస్

నవ తెలంగాణ - సిద్దిపేట

డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయం నుంచి వచ్చిన రాష్ట్ర సర్వేలెన్సీ యూనిట్ బృంద సభ్యులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇబ్రహీం నగర్, పుల్లూరు, అంబేద్కర్ నగర్ యూపీహెచ్‌సీ, ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలోని ఓపీ రికార్డులను, ల్యాబ్ సంబంధించిన రికార్డులను, పరిశీలించినట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. గురువారం బృందంలోని సభ్యులు మోహన్ కురువ, రాజీవ్, ముక్తేశ్వర్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, జిల్లా ఏపీ డేమియాలజిస్ట్ రాథోడ్ సోపాన్‌లు జిల్లాలో సీజనల్‌లో వ్యాపించే వ్యాధుల పట్ల ఆరోగ్య సిబ్బందికి అప్రమత్తంతో ఉండాలని, ప్రజలకు సీజనల్ వ్యాధుల వలన కలిగే అనర్థాలపైన, రిపోర్టింగ్ చేసే విధానాన్ని వివరించారు. జిల్లాలో ఎక్కడ కూడా అవుట్ బ్రేక్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన వ్యాధులకు సంబంధించిన సమాచారాన్ని ఆన్లైన్ ద్వారా రాష్ట్ర కార్యాలయానికి అప్డేట్ చేయాలని సూచించారు.

రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యం



- డీసీసీబీ మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి అన్నారు. గురువారం కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన నిర్మల జగ్గారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు నడిచి వస్తాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్పొరేషన్ చైర్మన్ పదవులకు నిర్మల జగ్గారెడ్డి న్యాయం చేస్తారన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు.

న్యాయవాదిపై దాడికి నిరసనగా కోర్టు ముందు నిరసన



నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట న్యాయవాది పై పోలీసులు చేసిన దాడికి నిరసనగా గురువారం సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్వర్యంలో విధులను బహిష్కరించి, నల్ల బ్యాడ్జీలు ధరించి, కోర్ట్ ముందు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గం, సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



- ఎంపీడీవో రామ్మోహన్

నవతెలంగాణ-మద్దూరు

వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మద్దూర్ ఎంపీడీవో రామ్మోహన్ కోరారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్‌లతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వనమహోత్సవంలో భాగంగా మండలానికి 70వేల టార్గెట్‌ను పూర్తి చేయాలన్నారు. హార్టికల్చర్ క్రింద మామిడి, మునగ, మల్బార్, అయిల్ ఫామ్ కొరకు మండలంలో 110 ఎకరాలు ఎంపిక చేశామన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు కావలసిన వారిని ఎంపిక చేసి జాబితాను పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చామన్నారు. వర్షాకాలంలో వచ్చే డింగ్యూ, మలేరియా, దోమల నివారణ కొరకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని శానిటేషన్ ప్రతి గ్రామంలో చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీఓ, ఇసీ, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఐ ఉమారెడ్డి జిల్లా హెడ్ క్వార్టర్‌కు అటాచ్

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

అడ్వకేట్ రవిపై దురుసుగా ప్రవర్తించాడని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సిద్దిపేట టూటౌన్ ఏఎస్ఐ ఉమారెడ్డిని జిల్లా ఆఫీస్ హెడ్ క్వార్టర్‌కు అటాచ్ చేసినట్టు అడిషనల్ డీసీపీ యస్.మల్లారెడ్డి తెలిపారు. ఆయనతో పాటు అదే విషయంలో టూ టౌన్ ఉపేందర్ పై ఆరోపణలు వచ్చినందున అయనపై విచారణ కోసం గజ్వేల్ ఏసీపీ కె.పురుషోత్తం రెడ్డిని విచారణ అధికారిగా నియమించారని, విచారణ అనంతరం శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కుల, మతాలకు అతీతం "మొహర్రం"



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

కుల, మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ మొహర్రం. దుబ్బాక మండలం పెద్దచీకోడు గ్రామంలో మొహరం నెలపొడుపు ప్రారంభంలో హజరత్ హసేన్, హుస్సేన్ యొక్క ప్రాణ త్యాగాలకు గుర్తుగా వారి ప్రతిమలను మసీదులో గురూవారం ప్రతిష్ఠించారు. 9వ మొహరం రోజున హజరత్ బీబీ ఫాతిమా యొక్క ప్రతిమను ప్రతిష్టిస్తారు. మొహరం ఏడవ రోజు సందర్భంగా సోమవారం ఉదయం పీర్లను ఊరేగిస్తారు. మళ్ళీ పదవ రోజున మొహరం సందర్భంగా బుధవారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో కర్బలా మైదానంగా పిలవబడే ప్రాంగణంలో "హెజిత్" ని కొట్టి సాయంత్రం గ్రామంలో జాతర నిర్వహించి, పీర్లను పెద్ద చెరువులో నిమజ్జనం చేస్తామని నిర్వాహకులు మొల్ల కాశీం, ఫాతిమా కమిటీ సభ్యులు తెలిపారు.


ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలో గురువారం కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మాజీ ఎంపీటీసీ ఖమ్మం స్వరూప, బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్‌లను అందజేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి అనువుగా ఉంటుందని కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకల సందర్భంగా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగ్గిళ్ళ శ్రీనివాస్, బండ జగన్, బొమ్మగాని శివకుమార్, రామంచ రాంచంద్రారెడ్డి, కొండబత్తిని సతీష్, బండ సుమన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్‌రెడ్డి, సంజీవ్, ఉపాధ్యాయులు నారాయణ, శ్రీనివాస్, గీత, గ్రామస్తులు వేల్పుల మహేష్, వేల్పుల శంకర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతి శ్రీకాంత్ గౌడ్‌కు శుభాకాంక్షలు



- జంగిటి శ్రీనివాస్

నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్షియల్ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన నూతి శ్రీకాంత్ గౌడ్‌ను గురువారం బీసీ సెల్ నంగునూరు మండల అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీసీల అభ్యున్నతికి కృషి చేస్తానని చైర్మన్ హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు సూర్య వర్మ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాగుల కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు అనరాజు నాగరాజు, మండల ఉపాధ్యక్షులు శివ ప్రసాద్ గౌడ్, దేవులపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- అమ్మన చంద్రారెడి

నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల (ప్రభుత్వ పెన్షనర్లు) తమ అపరిష్కృత ప్రధాన డిమాండ్ల సాధన కొరకు కలెక్టరేట్ లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించినట్లు రిటైర్డు ఉద్యోగుల సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న నగదు రహిత చికిత్స విధానం ఈహెచ్‌ఎస్‌ను 1 శాతం కాంట్రిబ్యూషన్‌తో వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డీ.ఆర్‌లను విడుదల చేయాలని, కమ్యుటేషన్ కాలాన్ని 15 ఏండ్ల నుంచి 12 ఏండ్లకు తగ్గించాలని, పీఆర్‌సీ అమలు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్.రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, జిల్లాలోని సిద్దిపేట, చిన్న కోడూరు, నంగునూర్, కొండపాక, గజ్వేల్, హుస్నాబాద్, చేర్యాల, కోహెడ, వర్గల్, దుబ్బాక, ధూల్ మిట్ట మండల యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, పెన్షనర్లు, పాల్గొన్నారు.

అత్యాచారం చేసిన నిందితుడి అరెస్టు

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు చేర్యాల శ్రీను గురువారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా గీసుకొండ మండలం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన కొండేపోగు మదన్ బాబు (23)అనే వ్యక్తి మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికను కల్లబొల్లి మాటలు చెప్పి నమ్మించి కిడ్నాప్ చేసి అత్యాచారం చేయడంతో బాధితురాలి తల్లిదండ్రులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు

భూనిర్వాసితులకు భూమి ఇవ్వాలి



- త్రిబుల్ భూ నిర్వాసితుల ఆందోళన
- ఎల్కల్ గ్రామ రైతుల నిరసన

నవ తెలంగాణ- రాయపోల్

రీజనల్ రింగ్ రోడ్డు మార్గంలో మార్పు చేయాలని లేదంటే భూమి కోల్పోతున్న నిర్వాసితులకు భూమికి భూమి ఇవ్వాలని బేగంపేట, ఎల్కల్ రీజనల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులు అన్నారు. గురువారం రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేగంపేట, ఎల్కల్ భూనిర్వాసితులతో నష్టపరిహారం విషయం చర్చించడానికి వచ్చిన రెవిన్యూ అధికారులను అడ్డుకున్న రైతులు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన చేపటమన్నారు. రీజనల్ రింగ్ రోడ్డులో తమ భూమి తీసుకుంటే భూమికి భూమి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. తమకు ఉన్నది కొద్దిపాటి భూమి మాత్రమే ఉందని, ఇందులో నుంచి త్రిపుల్ రోడ్డు పోతే తమ బతుకులు ఆగమవుతాయని రైతులు అధికారులకు విన్నవించారు. రైతులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడంతో మండల ఆర్ఐ భాను ప్రకాష్ రైతులను సముదాయించారు. అయినప్పటికీ వారు వినిపించుకోకుండా భూనిర్వాసితులు బ్యానర్ చేత పట్టుకొని గ్రామంలో రైతులు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ వద్ద మండల ఆర్ఐ దగ్గరకు వెళ్లి తమ న్యాయమైన డిమాండ్లను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవాలని రైతులు పేర్కొనగా అందుకు ఆయన స్పందించి రైతులు ఇచ్చిన వివరాలతో పాటు మరిన్ని విషయాలు ఉన్నత అధికారులకు నివేదిక అందిస్తామని ఆయన రైతులకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామ భూనిర్వాసితులు, రైతులు కుమార్, పిట్ల స్వామి, జాల రాజయ్య, మల్లేశం, శ్రీశైలం, బర్కం మల్లేశం, స్వామి, రమేష్, పాల్గొన్నారు.

జర్నలిస్టులపై నిర్బంధాలను ఖండిస్తున్నాం



- రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు

నవతెలంగాణ -రాయపోల్

"గత బీఆర్ఎస్ పాలనలో నిర్బంధాలు, అణిచివేతలు ఉండేవంటూ, మా పరిపాలన భిన్నంగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రజాపాలన కొనసాగిస్తామని" సీఎం రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు ప్రకటించారని ప్రస్తుతం మాత్రం నిరసన తెలిపే నిరుద్యోగుల వార్తలు కవరేజ్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టులపై పోలీసుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టులు విధి నిర్వహణలో భాగంగా వార్తలు కవర్ చేయడానికి వెళ్తే పోలీసులు చాలా దురుసుగా ప్రవర్తిస్తూ, అరెస్టు చేస్తూ, నిర్బంధించడం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియాపై ఇలాంటి ఆంక్షలు విధించడం రాష్ట్ర ప్రభుత్వానికి అవమాన కరమన్నారు.ఉస్మానియా యూనివర్సిటీలో జీన్యూస్ రిపోర్టర్, కెమెరామెన్‌లను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు.విధి నిర్వహణలో భాగంగా జర్నలిస్టులు వార్తల కవరేజీకి వెళ్లడం నేరమా.? డీఎస్సీ సమస్యపై నిరుద్యోగుల నిరసన చూపిస్తే పాపమా.? అని ప్రశ్నించారు. రెండు రోజుల క్రితం బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద మహిళ జర్నలిస్టులతో దురుసు ప్రవర్తన, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జీన్యూస్ రిపోర్టర్ గల్లాపట్టి అక్రమ అరెస్టు ఈ చర్యలు ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్యమం నాటి దృశ్యాలు గుర్తు చేస్తున్నాయన్నారు. మళ్లీ పోలీసుల బూట్ల చప్పుళ్లు, ముళ్లకంచెలు అడగడుగునా దర్శనమిస్తున్నాయన్నారు. జర్నలిస్టులపట్ల పోలీసుల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోలు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి నర్సింలు, జర్నలిస్టులు గణేష్, కనక స్వామి, యాదగిరి పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

- గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి



నవ తెలంగాణ- రాయపోల్

గ్రామాలలో నేరాలు నియంత్రిం చడానికి శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో పెద్దమ్మ గుడిలో సీసీ కెమెరాలను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాంసాగర్ గ్రామంలో గత ఏడాది కాలంలో రెండుసార్లు దొంగతనం జరగడంతో, రాయపోల్ పోలీసుల సూచనమేరకు ఆ గ్రామ ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ గుడిలో 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రారంభించుకోవడం హర్షనీయమన్నారు. ప్రతి గ్రామంలో ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను నియంత్రించవచ్చునని, గ్రామ ప్రజలందరూ ముందుకు వచ్చి కెమెరాల ఏర్పాటులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా పిల్లలు, యువత మత్తు పదార్థాలైన గంజాయి, మద్యం వంటి వాటి జోలికి వెళ్లకూడదని, ఎవరైనా గ్రామంలో గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించినట్లైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని తెలిపారు. ఈ మధ్య కాలంలో సైబర్ నేరాలు అధికం అవుతున్న తరుణంలో ప్రజలందరూ అప్రమత్తతతో ఉండాలని, తెలియని వ్యక్తులకు బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటిపి లు చెప్పరాదని, తెలియని లింక్ లు క్లిక్ చేయకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని పోస్ట్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తొగుట సీఐ షేక్ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ విఘ్నేశ్వర్ రఘుపతి, బీఆర్ఎస్ నాయకులు గణేష్, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దొంగిలించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- అక్కల రాజేశ్వర్



నవతెలంగాణ- దుబ్బాక

నీలకంఠ సమాజానికి చెందిన విలువైన వస్తువులు,రిజిస్టర్ బుక్కులను ఎత్తుకెళ్లిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దుబ్బాక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని దుబ్బాక నీలకంఠ రక్షణ సమితి సెక్రటరీ అక్కల రాజేశ్వర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దుబ్బాక నీలకంఠ సమాజానికి ప్రస్తుతం అధ్యక్షులుగా ఎవరూ కొనసాగడం లేదన్నారు.దుబ్బాక నీలకంఠ సమాజానికి చెందిన కొందరు వ్యక్తులు అకారణంగా నీలకంఠ ఫంక్షన్ హాల్ నుంచి విలువైన వస్తువులు, రిజిస్టర్ బుక్కులను ఎత్తుకెళ్లడమే కాకుండా ఫంక్షన్ హాల్‌కు తాళాలు వేశారన్నారు.ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ గంగరాజుని కోరామన్నారు.నీలకంఠ రక్షణ సమితి సభ్యులు బోడ శ్రీహరి, అజ్జ బాలరాజు, అంబిక రాజు, తుమ్మ దుబ్బరాజం, ఆలేటి చంద్రమౌళి, తుమ్మ భానుచందర్, కాల్వ సత్యం, కడవేర్గు గణేష్, పలువురు ఉన్నారు

కార్యకర్తలకు కాంగ్రెస్ అండగా ఉంటుంది


- చెరుకు శ్రీనివాస్



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఛత్రి కనకయ్య కుటుంబానికి, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ తరుపున యెల్లవేళలా తాము అండగా ఉంటామని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల దుబ్బాక మండల పరిధిలోని అప్పనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చెత్రి కనకయ్య అప్పుల బాధ తట్టుకోలేక బుధవారం ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమే. కార్యకర్త అత్మహత్యకు పాల్పడి మృతి చెందాడని సమాచారం తెలుసుకున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి పార్టీ యెల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామధ్యక్షుడు తాళం వెంకట్ రెడ్డి గాయపడ్డ విషయం తెలుసుకుని పరామర్శించారు.కార్యక్రమంలోఆయన వెంట మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన సంతోష్ గుప్తా



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ యువ నాయకులు, సిద్దిపేట కబడ్డి అసోసియేషన్ అధ్యక్షులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన అధ్యక్షులు ఎన్ సి. సంతోష్ గుప్తా మాజీ మంత్రి హరీష్ రావు మర్యాదపూర్వకంగా కలిసారు.గురువారం ఎన్ సి. సంతోష్ గుప్తా జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావును కలిసి ఆశీర్వదం తీసుకున్నారు.ఈ సందర్భంగా హరీష్ రావు ఎన్ సి. సంతోష్ కు శాలువాతో సన్మానించారు. మిఠాయి తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భాస్కర్, దాసు, ఫర్‌యూ అసోసియేషన్ సభ్యులు విష్ణు, ఆరిఫ్, ప్రవీణ్, సంతోష్, వెంకటేష్, సతీష్, బిక్షపతి, సంపత్, బాలేష్, సాయి, నరేందర్, దయానంద్, వినయ్ రెడ్డి, ఉన్నారు

ఘనంగా వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవం



నవతెలంగాణ- రాయపోల్

దౌల్తాబాద్ మండల కేంద్రంలో శ్రీ పద్మావతి అలవేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 32 వార్షికోత్సవమును, అందులో భాగంగా గురువారం ఆర్యవైశ్య మహిళ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బ మాధవి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు పబ్బ అశోక్ గుప్తల ఆధ్వర్యంలో లక్ష పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం రైస్ మిల్లు నుంచి అష్టోత్తర శతకళశాభిషేకంతో ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి స్వామివారికి అభిషేకం నిర్వహించారు. అలాగే విష్ణు సహస్రనామ పారాయణం, హవనం, తదితర కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి వెంకటేశం, ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

గుణాత్మకమైన విద్యతో బంగారు భవిష్యత్తు



- విద్యవైద్యం విరసిల్లినచోట మెరుగైన సమాజం
- మున్సిపల్ చైర్ పర్సన్, మండల విద్యాధికారి

నవతెలంగాణ -దుబ్బాక

గుణాత్మకమైన విద్యతోనే విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు పడతాయని, విద్య, వైద్యం విరసిల్లినచోట మెరుగైన సమాజం నిర్మితమవుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ అన్నారు. దుబ్బాక పురపాలిక పరిధిలోని దుంపలపల్లి వార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న మండల పరిధిలోని పద్మశాలి గడ్డ, నర్లెంగడ్డ, బల్వంతాపూర్ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు సరైన ప్రయాణ సౌకర్యాలు లేవు.ఈ విషయాన్ని మండల విద్యాధికారి, దుంపలపల్లి జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం జోగు ప్రభుదాస్ విజ్ఞప్తి మేరకు దుంపలపల్లి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు, పద్మనాభునిపల్లి (యుపీఎస్), ప్రభుత్వ టీచర్ పెద్ది మల్లికార్జున్ గుప్తా ప్రత్యేక సహకారంతో అమెరికాకు చెందిన "బెస్ట్ రన్నర్స్ అసోసియేషన్" సౌజన్యంతో 30 సైకిల్‌లను బహుకరించారన్నారు. మరో ఐదుగురికి సైకిళ్లు కావాలని కోరగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో మాట్లాడి త్వరలోనే విద్యార్థులకు అందిస్తామని వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్ హామీ ఇచ్చారు.గతంలో 31 మంది ఉన్న విద్యార్థుల సంఖ్యను 81కి పెంచామని, ఇలాంటి ప్రోత్సాహకాలతో భవిష్యత్తులో విద్యార్థుల సంఖ్య 100 కు చేరువయ్యేలా కృషి చేస్తామని ఎంఈఓ తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డికి, బెస్ట్ రన్నర్స్ అసోసియేషన్ సంస్థ సభ్యులకు, ప్రభుత్వ టీచర్ మల్లికార్జున్ గుప్తలకు జడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్, రాయపోల్ మండలాల ఎంఈఓ నర్సమ్మ 4 వ వార్డ్ కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్, రిటైర్డ్ ఎస్ఐ రత్నం, సాదత్ అలీ, బాలేశం గౌడ్, గడ్డం దాసు, ఉపాధ్యాయ బృందం పలువురున్నారు.

కార్పొరేషన్ చైర్మన్లకు శుభాకాంక్షల వెల్లువ





నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్‌లను నియమించారు. గురువారం హైదరాబాదులో కార్పొరేషన్ చైర్మన్‌లు తూర్పు నిర్మల జగ్గారెడ్డి, నూతి శ్రీకాంత్ గౌడ్‌ను గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు కలిసి వారిని శాలువతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కార్పొరేషన్ చైర్మన్లుగా బాధ్యతలు స్వీకరించినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనునిత్యం ప్రజల కోసం పనిచేసే మీలాంటి వ్యక్తులకు ఇలాంటి పదవులు రావడం రక్షించదగ్గ విషయం అన్నారు. ప్రజలు ప్రభుత్వం పరిపాలన కొనసాగుతుందని వారితో ప్రస్తావించారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి రోజురోజు ఆదరణ పెరుగుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పేద, బడుగు, బలహీన, వర్గాల ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంపూర్ణ న్యాయం జరుగుతుందన్నారు. ప్రజలు ఏడు నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి నరేందర్ రెడ్డి, పీర్లపల్లి రవీందర్ రెడ్డి, సర్దార్ ఖాన్, పంజాల రాజు గౌడ్, సమీర్,జాఫర్ బీజాయ్,తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్‌ను అప్పగించిన పోలీసులు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ లో గురువారం ఫోన్ పోగొట్టుకున్న బాధితునికి తిరిగి ఆ పోన్‌ను అప్పగించామని గజ్వేల్ అడిషనల్ సీఐ ముత్యం రాజు అన్నారు.మొబైల్ పోయిన ప్రతి ఒక్కరు వెంటనే గజ్వేల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ సీఈఐఆర్ టెక్నాలజీతో సహాయంతో ఫోన్స్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితుడికి అప్పగింస్తామన్నారు.ఇటీవల గోలి మల్లారెడ్డి, గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద చార్జింగ్ పెట్టిన ప్రాంతంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించరన్నారు. ఫోను పోయిందని పోలీస్ స్టేషన్ కి వచ్చి పిర్యాదుఇచ్చారన్నారు.వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన వెబ్సైట్‌లో ఫోన్ ఐఎంఈఐ నెంబర్‌ను ఎంటర్ చేశామన్నారు.అనంతరం బ్లాక్ చేశామన్నారు. సీఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం చేసుకుని, బాధితుడికి అందజశామన్నారు.ఎవరైతే ఫోన్ పోగొట్టుకుంటే, గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోతే సమాచారం, పిర్యాదు ఇవ్వాలన్నారు. పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేయా లన్నా రు.పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.

న్యాయవాదిపై పోలీసుల దాడి హేయమైన చర్య




- న్యాయవాది లింగాల శ్రీనివాస్
- శాఖపరమైన చర్యలు చేపట్టాలని డిమాడ్

నవతెలంగాణ-బెజ్జంకి

సిద్దిపేట న్యాయస్థాయంలో న్యాయవాదిగా పనిచేస్తున్న రవీందర్ పై టూటౌన్ ఏఎస్ఐ ఉమారెడ్డి, సీఐ దాడి చేయడం హేయమైన చర్యని న్యాయవాది లింగాల శ్రీనివాస్ గురువారం ఖండించారు.న్యాయవాదిపై పోలీస్ శాఖ అధికారులు దాడి చేయడం ప్రజాస్వామ్యం, న్యాయంపైన దాడి చేయడమేనని రవీందర్ పై అమానుషంగా దాడికి పాల్పడిన ఏఎస్ఐ, సీఐలపై జిల్లా సీపీ క్షేత్ర స్థాయిలో విచారించి శాఖపరమైన చర్యలు చేపట్టాలని న్యాయవాది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించండి



- సీపీఐ(ఎం-ఎల్) కార్యదర్శివర్గ సభ్యులు జేవి.చలపతి రావు

నవ తెలంగాణ - సిద్దిపేట

కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కార్ దేశభక్తి పేరుతో దేశంలోని సహజ వనరులను ఈ దేశ కార్మిక వర్గానికి చెందకుండా బడా కార్పొరేట్ ,పెట్టుబడిదారులకు కట్టబెట్టడానికి సర్వశక్తులు ఒడ్డుతోందని ఇలాంటి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జేవి.చలపతి రావు మండిపడుతూ పిలుపునిచ్చారు. గురువారం సిద్దిపేటలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడవసారి కేంద్రంలో బీజేపీ సర్కార్ కొలువుదీరిన మరుక్షణమే కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రి కిషన్ రెడ్డి బొగ్గు బావులను జాతికి అంకితం చేస్తున్నట్టుగా ఊదరగొట్టి, తీరా ఇప్పుడు ప్రయివేటీకరణకై వేలంపాట ప్రకటన చేయడం బీజేపీ దివాలా కోరుతనానికి నిదర్శనం అని మండిపడ్డారు. సింగరేణి సంస్థకు గనులను కేటాయించకుండా సహజ మరణానికి గురిచేసే కుట్రలకు నేటి కేంద్ర ప్రభుత్వం వ్యూహ రచన చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ప్రయివేటు పెట్టుబడిదారులకు గనులను కట్టబెడతామంటూ వేలం ప్రకటనలను చేస్తూ, మరోవైపు సింగరేణి ప్రయివేటీకరణ చేయబోమంటూ సాక్షాత్తు దేశ ప్రధానే అబద్ధాలు ఆడితే ఎవరికి చెప్పుకునేదని అగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం తెలంగాణలోని గనులను సింగరేణికే దక్కేలా చిత్తశుద్ధితో పోరాడాలని హితవు పలికారు. సింగరేణి బ్రతికి బట్టకట్టాలంటే తప్పనిసరిగా వేలంతో సంబంధం లేకుండా ఈ ప్రాంత గనులను, సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి యాజమాన్యం నిరంకుశంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎల్లో కార్డు, రెడ్ కార్డు పేరిట కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నటువంటి సర్క్యులర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎల్లో కార్డు, రెడ్ కార్డు లు ఇవ్వాల్సింది కార్మికులకు కాదు, కనీస రక్షణ చర్యలు తీసుకొని యాజమాన్యానికి ఇవ్వాలని సూచించారు. ఈ నిరంకుశపూరిత సర్క్యులర్ రద్దు చేయకపోతే భవిష్యత్తులో కార్మికులు చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు పూర్తి బాధ్యత యాజమాన్యమే వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు కొంపెల్లి విజయ్ కుమార్, బిక్షపతి, యాదగిరి, ఎస్.వి.శ్రీకాంత్, లచ్చయ్య, బ్రహ్మం, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.